THE ANDHRA PATRIKA-MADRAS.

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

త్వరలో ప్రచురింపబడి సిద్ధముగా ఉన్నది
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 53 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 24-5-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

'సబ్సిడీలరద్దు పునఃపరిశీలనకు ఆహారమంత్రులసభ జరగదు'

వచ్చే ఏడాదిలోపల పశ్చిమ యూరప్‌లో 40 లక్షల సైన్యం

అమెరికన్ కాంగ్రెస్ సభ్యుని ప్రకటన

వాషింగ్టన్, మే 21 : "వచ్చేఏడాదికల్లా యూరప్‌లోనిఅమెరికామిత్రులు 40 లక్షల సైన్యాన్నీ, 850 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలనూ తయారుచేస్తారు. అంటే ప్రస్తుతం అక్కడ ఉన్న సైన్యాలకు మరి 16 లక్షల మందిని చేరుస్తారన్నమాట." అని అమెరికన్ ప్రజాప్రతినిధిసభ విదేశ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు జె.పి. రిచర్డ్స్ ప్రజాప్రతినిధిసభలో వెల్లడించారు.

"సోవియట్ యూనియన్‌కీ,తూర్పు యూరప్‌లోని సోవియట్‌మిత్ర దేశాలకూ కలిపి మొత్తం 40 లక్షలసైన్యం ఉన్నట్లు అందరూ తెలుపుతున్నవని ఆయన తెలియజేశాడు.

అమెరికా రక్షణ కార్యక్రమానికీ, యూరపు సహాయానికీగాను 688,91,00,000 డాలర్లను మంజూరు చేయవలసిందనీ, దానిని తగ్గించవద్దనీ సభను హెచ్చరిస్తూ చేసినప్రసంగంలో ఈ యన ఈవిషయాలను బయటపెట్టారు. కాని సభవారుమాత్రం కోరిన మొత్తంలో 61,58,00,000 డాలర్లను తగ్గిస్తూ నిర్ణయించారు.

పశ్చిమరాజ్యాల రెట్టింపుబలం : జాకబ్ మాలిక్ ఆరోపణ

న్యూయార్క్, మే22 "ఈరోజున పశ్చిమరాజ్యాల సాయుధబలాలు సోవియట్ యూనియన్ బలాలకు రెట్టింపు ఉన్నవి దీనినిబట్టి పశ్చిమరాజ్యాలు ఆ ప్రయోగనిధానాన్ని అనుసరిస్తున్నట్టు నిరూపణ అవుతు[illegible] సోవియట్ ప్రతినిధి జాకబ్ మాలిక్ నేడు ప్రకటించారు.

"కడపటి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల సాయుధ సాయుధ బలాలు కలిపి 54 లక్షలకు పైగా ఉన్నవి జనాభాను పట్టిచూస్తే అమెరికన్ జనాభాలో సైనికులు పది వేలకు 232 మంది, బ్రిటన్‌లో 204 మందీ, ఫ్రాన్సులో 212 మందీ, సోవియట్ యూనియన్ 125 మందీ ఉన్నారు దేశవిస్తీర్ణాన్ని బట్టిచూస్తే అమెరికాలో చదరపు మైలుకి ఒక సైనికుడూ బ్రిటన్‌లో 11 మందీ, ఫ్రాన్సులో నలుగురూ ఉన్నారు. సోవియట్ యూనియన్‌లో మూడు చదరపు మైళ్లకు ఒక్కడే ఉన్నాడు. దేశవైశాల్యానికి, సైన్య పరిమాణానికి గల దామాషా లెక్కలోకి తీసుకుంటే బ్రిటిష్ దామాషా రష్యన్ దామాషా కన్నా 30 రెట్లూ, ఫ్రెంచి దామాషా 12 రెట్లూ, అమెరికన్ దామాషా 8 రెట్లూ ఉన్నవి." అని ఆయన వివరించారు.

ఆయుధ విసర్జన సంఘం సమితికి తాను సమర్పించే మొదటి నివేదికను చర్చిస్తున్నది.

యూరప్ సేనలకు లక్షన్నర జర్మన్లు

పారిస్, మే 22: "యూరప్ రక్షణ ఒప్పందంకింద పశ్చిమ జర్మనీల లక్షన్నర సైనికులను సప్లయి చేస్తుంది. యూరప్ రక్షణ సమస్యలలోగల ప్రధాన ఇబ్బందులన్నీ దీనితో తీరిపోయినవి." అని పశ్చిమ యూరప్ రక్షణ సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధిగాఉన్న హెర్వీ ఆల్ఫాన్ నేడు ప్రకటించారు.

ఒప్పందంలో ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, హాలెండు, బెల్జియం, లక్సెంబర్గులుఉన్నవి. ఒప్పందం అమలు జరిగేకాలంలో, తుదినిర్ణయాలు నెమ్మదిమీద జరగవలసిన అంశాలు ప్రస్తావించబడవని ఆయన తెలియజేశారు.

చంద్రనగర్, మే 22 : చంద్రనగర్ పట్టణానికి స్వపరిపాలన కావాలని కోరే తీర్మానాన్ని గతరాత్రి చంద్రనగర్ ఎసెంబ్లీ చేసింది. చంద్రనగర్ ప్రజల అభిప్రాయాన్ని కనుగొన్న మీదటనే చంద్రనగర్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించాలనీ, చంద్రనగరుకు ఆహార సబ్సిడీ యివ్వాలనీ సభవారు భారత ప్రభుత్వాన్ని కోరారు.

'సొంతభూములు వుండకూడదు'

—(o)—

బీహారు ముఖ్యమంత్రి అభిప్రాయం

పాట్నా, మే 22 : "భూములు వ్యక్తుల యాజమాన్యం క్రింద వుండగూడదని నేను వ్యక్తిగతంగా నమ్ముతున్నాను. ప్రతిగ్రామంలోను సహకార పద్ధతి ప్రవేశపెట్టడం సాధ్యమైతే యెంతో బాగుండును! ఈ పనిని నేను చేసినట్లయితే నేను బీదలను బాధపెట్టేవాణ్ణని బీదలను పెనకవేసుకొని వచ్చేవారు అనవచ్చును" అని బీహారు ముఖ్యమంత్రి డా॥ శ్రీ కృష్ణసిన్‌హా గవర్నరు ఉపన్యాసానికి కృతజ్ఞత దెలిపే ప్రతిపాదనపై నాల్గు రోజులు జరిగిన చర్చకు సమాధానమిస్తూ బీహారు ఎసెంబ్లీలో నేడు అన్నారు

ప్రభుత్వం బీదల విషయమై ఆర్రద్ర చూపుతున్నదని కోషలిస్టులు మున్నగు ప్రతిపక్షాల వారు చేస్తున్న ఆరోపణను ముఖ్యమంత్రి తిరస్కరిస్తూ బీదల నీతి అతిశ్రేష్ఠంగా చక్కబడితే [illegible] పనిచేసేవారుండరన్నారు

పార్లమెంటులో కిద్వాయి వివరణ

'గతనిర్ణయం వివిధరాష్ట్రాల ఆమోదంతో జరిగిందే'

న్యూఢిల్లీ, మే 23 : "ఆహార సబ్సిడీ తొలగించడం కంటె వేరుమార్గము లేదని రాష్ట్రాల మంత్రులు అభిప్రాయపడ్డారు" అని నేడు పార్లమెంటులో ఆహారశాఖమంత్రి కిద్వాయి శ్రీ భగత్‌గారి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ వెల్లడించారు. ఆహార సబ్సిడీల రద్దు నిర్ణయాన్ని పునఃపరిశీలన చేయడానికి ఢిల్లీలో ఆహార మంత్రుల సభ జరిగే అవకాశం లేదనికూడా కిద్వాయ్‌గారన్నారు.

సబ్సిడీ తొలగించడానికి కారణాలను ఆర్థికశాఖమంత్రిసభలో వివరించారని చెప్పుతూ కిద్వాయిగారు ఇలా అన్నారు : "గత ఫిబ్రవరిలో వివిధ రాష్ట్రాల ఆహారశాఖమంత్రుల సభలో పరిస్థితులన్నీ వివరంగా తెలుపబడినవి. సభవారి అభిప్రాయం సబ్సిడీ తొలగింపుకు విముఖంగాలేదు. ఈ కారణంచే ప్రభుత్వ నిర్ణయానికి అసమ్మతి దెలిపే ప్రమేయము, లేదా ప్రభుత్వ నిర్ణయానికి సమ్మతిదెలిపే ప్రమేయము లేదు. మైలోకుమాత్రం ఉదారంగా సబ్సిడీ యివ్వాలని రాష్ట్రాలమంత్రులు కోరారు. భారతప్రభుత్వంవారు అలా చేశారు."

స్వల్పజీతాలవారి యిబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం యేమి చేయదలుస్తున్నది? అని అడిగ్గామంత్రి ఇలా అన్నారు : కొన్ని పట్టణాలలో ఆహారవస్తువుల ధరలు పెరగనే లేదు. కొన్నిప్రదేశాలలోజీవితవ్యయంహెచ్చినమాట వాస్తవమే. ఈ పట్టణాలలో ఆహారవస్తువులధరలు పెరగకుండా ప్రభుత్వం చర్యతీసుకుంటున్నది. అరుదుగ ప్రాంతాలలో ప్రజల కష్టాలు తొలగించడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొంటాము. ఆహార సబ్సిడీ విషయమై చర్చించడానికి త్వరలో ఢిల్లీలోఆహార మంత్రులసభ జరిగే అవకాశం లేదు.

భూమి అభివృద్ధి కార్పొరేషన్

ప్రభుత్వంవారు భూమి అభివృద్ధి కార్పొరేషన్ను స్థాపించే అవకాశమున్నదని ఆహారశాఖమంత్రి సూచించారు. ఈ సంస్థ స్థాపన విషయమై జరుగుతున్న విచారణ ప్రారంభదశలో వున్నదనీ, ఈ సంస్థను వ్యాపార సరళిలో నడపాలా? ప్రభుత్వానికి ఈ సంస్థకు సంబంధాలు దొట్టిగా వుండాలి? ఈ సంస్థకు ద్రవ్యం యెలా చేకూర్చాలి? అనే విషయాలపైఇంకా నిర్ణయం జరగలేదనీ, త్వరలో నిర్ణయం జరుగుతుందనీ కిద్వాయిగారు అన్నారు.

చిత్తూరు జిల్లాలో కుటీర పరిశ్రమలు

వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్పించేందుకు ఆలోచన

నెల్లూరు, మే 22: పనిలేకుండా అల్లాడిపోతున్న వృత్తిపనులవారికి, వ్యవసాయకూలీలకు జీవనోపాధి కల్పించేనిమిత్తం చిత్తూరుజిల్లా చిత్తూరు, పుంగనూరు, మదనపల్లె తాలూకాలలో కొత్తగా కొన్ని కుటీరపరిశ్రమలు యేర్పాటుకానున్నవి.

ఈ తాలూకాలలో పర్యటించి వచ్చిన పరిశ్రమలశాఖా అసిస్టెంటు డైరెక్టరు టి. యస్. షణ్ముఖాచారిగారు, కొబ్బరిపీచుతో తాళ్లుచేయడం, చాపలల్లడం, యిటుకలు చేయడం, యిత్యాది పరిశ్రమలు ప్రారంభించవలెనని సంకల్పిస్తున్నట్లు చెప్పారు.

ఈ పరిశ్రమలవల్ల [illegible] పని లభిస్తుంది. ఇందుకయ్యే మొత్తం ఖర్చు 45 లక్షలు. అని అన్నారు.

నియోజక వర్గాల పునర్విభజన

సెప్టెంబరులో అనధికార కమిషన్ నియామకం

బొంబాయి, మే 22: భారతదేశమంతటా నియోజక వర్గాలను పునర్విభజించడానికి కేంద్రప్రభుత్వం వచ్చే సెప్టెంబరులో ఒక అనధికార కమిషన్ను యేర్పరుస్తుందని నేడు యిక్కడ అధికారవర్గాలు తెలిసింది. ఇదివరకు యేర్పరచిన కమిషన్లలో కాంగ్రెస్ ఎమ్. పీలుమాత్రమే వుండేవారు. ఈ క్రొత్త కమిషనులో యితర పార్టీల వారు గూడా వుంటారు. అది నిష్పాక్షికమైన సంస్థగా వుంటుంది. సెప్టెంబరులో చీఫ్ ఎలెక్షన్ ఆఫీసరు శ్రీ సుకుమార్‌సేన్ దేశానికి తిరిగి రాగానే ఈ కమిషను యేర్పడుతుంది. ఈ కమిషను స్థాపనకు అధ్యక్షుని ఉత్తరువు అవసరము. ప్రస్తుత నియోజక వర్గాల 1940 సం॥పు జనాభా లెక్కల ననుసరించి విభజించారు. ప్రతిపక్షాలవారు ఈ విషయాన్ని తమ ఎన్నికల ప్రచారంలో నొక్కి చెప్పారు. ఈ కమిషను 1950 సం॥పు జనాభా లెక్కల ననుసరించి నియోజక వర్గాలను విభజిస్తుంది. ప్రజల ప్రాతినిధ్య చట్టము ననుసరించి ప్రతి సంవత్సరము క్రొత్త వోటర్ల పట్టికలను తయారు చేయాలి. తదనుసారం బొంబాయిలో క్రొత్త వోటర్ల పట్టికలను తయారు చేయడం యిదివర్కే ప్రారంభమైంది.

కమ్యూనిస్టుల విషయంలో గతాన్ని విస్మరించడానికి నెహ్రూ సంసిద్ధత

శత్రుభావంతో వ్యవహరించినా, మిత్రభావంతో మెలగినా తాము సిద్ధమేనని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 22 : మొత్తానికి ఈదేశ ప్రజాప్రతినిధి సభ సమావేశం పెద్ద నాయకులతోనూ, పెద్ద ఉపన్యాసాలతోనూ నిండిపోయింది. అందులోనూ ప్రధాని నెహ్రూ అందరినీ మించిపోయినారు. గంటకు పైగా మాట్లాడి ప్రతికూలపక్షాలవారిని నోరెత్తకుండా చేసివేశారు.

కమ్యూనిస్టులనుగురించి మాట్లాడుతూ, వారివిషయంలో గతాన్ని మరిచిపోవటానికి తాను సిద్ధంగా ఉన్నాననీ, అయితే వారు ప్రతిపాదించిన పరతులమీద వారి సహకారాన్ని మాత్రం తాను స్వీకరించేది లేదనీ ఆయన స్పష్టపరిచారు.

అధ్యక్షుని ప్రసంగం భారత ప్రజల మీద యుద్ధప్రకటనే నని కమ్యూనిస్టు నాయకుడు. గోపాలన్‌గారు చేసిన ప్రకటననుగురించి ప్రస్తావిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు: "మీరు అవిధంగా భావించేట్లయితే, మనమధ్య యుద్ధం ఉన్నట్లే. కమ్యూనిస్టులు ఏ ప్రజలను ఉద్దేశిస్తున్నారు? ఇటు రూపక్షంలోకూడ కొందరు ప్రజలు ఉన్నారుకదా! ప్రెసిడెంట్ రాజేన్ బాబు ప్రజలచేతనే ఎన్నికయినారు కదా దేశ విభజనానంతరం వచ్చిన కల్లోలాలు, యుద్ధభయం, కాశ్మీర్, హైదరాబాద్ మొదలైన సమస్యలు వచ్చినప్పుడు స్వాతంత్ర్య రక్షణకూ, ఐక్యతను కాపాడటానికీ వారుఇచ్చిన సహకారం ఏమిటి?

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ భారత ప్రభుత్వం చాలా ఘనకార్యాలనే సాధించింది. నదీ ప్రాజక్టులు, పరిశోధన కేంద్రాలు, ఎరువుల ఫాక్టరీలు, రైలింజన్లఫాక్టరీలు గొప్పవే నని రష్యన్లు, చైనీయులుకూడ అంగీకరిస్తారు. రష్యన్లు తమ పంచవర్ష ప్రణాళికలో ప్రజలుపడేబాధలను లక్ష్యపెట్టలేదు."

నెహ్రూ ప్రసంగానికి సభవారు ఎంతో సంతోషాన్నీ, మెచ్చుకోలును వెల్లడించారు.

కమ్యూనిస్టు నాయకుడు హీరేన్ ముఖర్జీ ఈ సభలోవచ్చిన ప్రసంగాలన్నిటిలోకీ అతివిశిష్టమయిన ప్రసంగాన్ని చేశారు. ఎంతో దృఢవిశ్వాసంతోనూ, ఉద్వేగపూరితంగానూ ఆయన ప్రసంగించి, ఇరవై నిమిషాల సేపు సభవారిని ముగ్ధులుగా చేశారు బొంబాయి కాంగ్రెసు నాయకుడు ఎస్. కె. పాటిల్‌గారు బాగామాట్లాడేవాడే అయినప్పటికీ, చౌపాటీ పద్యాల మీద ఉపన్యాసాలు దంచే ధోరణిలో మాట్లాడాడు. దూషణలో ఆయన హీరేన్ ముఖర్జీకి తీసిపోనప్పటికీ ముఖర్జీలో ఉన్న హుందాతనంగానీ, కైలీ కానీ కనిపించలేదు.

కొత్త రఘురామయ్యగారు మ్యూనిస్టులు దౌర్జన్యాలు చేశారని ఆరోపిస్తూ, "ప్రభుత్వం గట్టివర్య తీసుకోకపోయినట్లయితే ఆంధ్ర ప్రాంతమంతటా భూమిమీద లేకుండా తుడిచిపెట్టుకుపోయేదు"ని అన్నారు (యు. పి. ఐ.). కమ్యూనిస్టులు ఎన్నికల్లో దౌర్జన్యాలు చేశారనీ, అసత్య ప్రచారం చేశారనీ ఆయన ఆరోపించగా కమ్యూనిస్టు నాయకుడు గోపాలన్‌గారు ఆ మాటలను ఉపసంహరించాలన్నారు. అధ్యక్షుతవహించిన అనంతశయనంగారు ఆ మాటలు పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధంకాదని అన్నారు.

భాషారాష్ట్రాల నిర్మాణం విషయంలో మాత్రం తాము ప్రతికూల వైఖరితో పూర్తిగా ఏకీభవిస్తున్నామని రఘురామయ్యగారు చెప్పారు.

ఎస్. కె. పాటిల్‌గారు నెహ్రూ విదేశాంగ విధానాన్ని సమర్థిస్తూ నవనైజాను గుర్తించి సౌహార్దాన్ని, నివేదకాన్ని మొట్టమొదట ప్రదర్శించిన దేశం భారతదేశమేనని ఉదహరించారు.

నెహ్రూ ప్రసంగానంతరం ఛస్థవాదతీర్మానం ఆమోదించబడింది.

ఆహారవిధానాన్ని విమర్శించే తీర్మానానికి అనుకూలంగా వోటుచేసిన 100 మందిలో కమ్యూనిస్టు, కె. యం. పి. హిందూమహాసభ, జనసంఘ, గణతంత్రపరిషత్; సోషలిస్టు, పెజెంట్స్ వర్కర్స్, కొందరు స్వతంత్రులు ఉన్నారు. కాంగ్రెసువాదులు యా[illegible]

కొత్తపన్నులు లేవు, పాతవాటిలో తగ్గింపులేదు

1952-53 బడ్జట్‌లో రు.373 లక్షల మిగులు

న్యూఢిల్లీ, మే 23 : 1952-53 సం॥ జనరల్ బడ్జట్‌ను ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్‌గారు నేడు ప్రకటించారు. క్రొత్త పన్నులను విధించలేదు. పాత పన్నులను తగ్గించలేదు ఈ అంచనాలనుపట్టి ఈ సం॥ రెవెన్యూ మిగులు 3 కోట్ల 73 లక్షలు ఉన్నది. కాపిటల్ ఖర్చు మొదలైనవాటి నన్నిటినీ లెక్కలోకి తీసుకుంటే 75 కోట్ల 65 లక్షల లోటు వస్తుంది

ఈ సంవత్సరం ఆదాయం రు 404 98 కోట్లు అనీ రెవిన్యూ ఖాతా క్రింద ఖర్చు రు. 401.25 కోట్లు అనీ [illegible] మిగులు 3 78 [illegible] యిలు అనీ ఆర్థికమంత్రి చెప్పారు రెవిన్యూ [illegible] 197.95 కోట్ల రూపాయిలనికూడా దేశముఖ్‌గారు చెప్పినట్లు మొత్తం ఖాతాలో ఖర్చు 79.88 కోట్లరూపాయిలు అనీ మొత్తంమీద ప్రభుత్వం 75 [illegible] కోట్ల రూపాయిలనీ వెల్లడించారు

ఆహార సబ్సిడీల పునరుద్ధరణ జరగదని ఆర్థికమంత్రి స్పష్టపరచారు

తెలుగు కోస్తాజిల్లాలకు తుపాన్‌ప్రమాదం తప్పినట్లే

నెల్లూరు ప్రాంతంలో కుంభవృష్టి

మద్రాసు, మే 23 : తెలుగు కోస్తాకు ముఖ్యంగా మచిలీపట్నం రేవు ప్రాంతంలో గత రాత్రి సంభవమనుకొన్న తుపాను ప్రమాదం తొలగింది. బందరులో రాత్రి పెద్దగాలితప్ప మరే ప్రమాదమూ లేదు. విజయవాడలో, ఆకాశం యింకా మేఘావృతమయ్యే ఉన్నదికాని జల్లులు తప్ప పెద్దవర్షంలేదు. నెల్లూరుప్రాంతంలో కుంభధోతగా వర్షం పడింది. గుంటూరులోగూడా గాలి, కొద్దివర్షం కురిసింది.

కోస్తాప్రాంతంలో నిన్న ఆయా ప్రాంతాలలో కురిసినవర్షం విశాఖపట్నం 6 దుక్కులు 12 దుక్కులు గన్నవరం అరదుక్కి బందరు పావు దుక్కి

నెల్లూరులో యీ మూడురోజులుగా కుండపోతగా దాదాపు 16 దుక్కుల వాన కురిసింది. ఎండిపోయిన పెన్నానది వరదలలోఉంది. నెల్లూరువద్ద నదిపై వున్న వంతెన దాటశక్యంగాలేదు. జిల్లాలఅంతటా ముఖ్యంగా వెంకటగిరి, కనిగిరి, ఉదయగిరి, రాపూరు మొదలగు తెట్టాలూకాలలో గూడా పెద్దవర్షంపడినట్లు తెలియ వచ్చింది. ఇంతటితో యీ తాలూకాలలో గడ్డుగా వున్న నీటికరువు తీరినట్లేనని చెప్పవచ్చు.

వెంకటగిరి

ఉదయులు మెరుపులు పెద్దగాలితో 20 వ తేదీరాత్రి 10 గంటలనుంచీ ఇంత వరకూ 10 దుక్కులవాన కురిసింది. అనేకచెట్లు పడిపోయాయి. బస్సురాక పోకలు బంద్ అైనవి.

తిరుపతిలో 6 గం॥ల్లో 16 దుక్కుల వాన

తిరుపతి, మే 23: నేటి ఉదయం 8 గంటలవరకూ మొత్తం 6 గంటల వ్యవధిలో ఇక్కడ 8.24 అంగుళాల వాన (16½ దుక్కులు) కురిసింది. ఆ తరవాత మబ్బులు విచ్చిపోయినవి. నిన్న వానవల్ల మద్రాసునుంచి రాయలసీమ గవర్నమెంటు ట్రాన్స్‌పోర్టు బస్సులు ఇక్కడికిరాలేదు. (పి.టి.ఐ.)

మే 20 తేదీరాత్రి 2½ దుక్కులు 21 వ తేదీ సగటు 2½ దుక్కులు మొత్తం 5 దుక్కులవాన పడింది.

రాయలసీమలో కుంభవృష్టి

మద్రాసు, మే 23: బంగాళాఖాతంలో పశ్చిమదిశగా యేర్పడిన వాయుగుండం యథాప్రకారంగానే ఉన్నది. ఈ ఉదయం 8-30 గం॥లకు యీ వాయుగుండం, మచిలీపట్నానికి మరీ చేరువలోకి వచ్చింది. తుపాను ప్రమాదతీవ్రత భాగాతగ్గి, ఉత్తర దిశగా పోవచ్చు. నిన్న రాయలసీమ జిల్లాలలోనూ, కోస్తా ఆంధ్రదేశంలోని దక్షిణ జిల్లాలలోమాత్రం కుంభవర్షం కురిసింది.

యీ ఉదయం 9-30 గంటలతో సమాప్తమైన రోజులలో కర్నూలులో 6.5 అంగుళాలు (13 దుక్కులు) నెల్లూరులో 5.6 అంగుళాలు (11 దుక్కులు) కడపలో 3 8 అంగుళాలు (7 దుక్కులు కైచిలుకు) ఒంగోలులో 3.5 అంగుళాలు (7 దుక్కులు) వర్షం కురిసింది.

చిత్తూరుజిల్లాలో పుత్తూరు ప్రాంతంలో మాత్రం 20 దుక్కుల వర్షం కురిసినట్లు క్షామ నివారణశాఖ కమిషనరు శ్రీ వి. ఎస్. హెబ్బాడీగారు చెప్పారు.

కర్నూలు

కర్నూలు, మే 23: గత 36 గంటల నుండీ యీ పట్టణంలో కుండపోతగా వర్షం కురుస్తుంది. నిన్న ఉదయం 1.90 అంగుళాలు యిప్పటికి 4.62 అంగుళాలవర్షం కురిసింది. ఇంకా కురుస్తూ ఉన్నది. కేవలం ప్రాంతాలకూ కురుస్తుందని అనుకొంటున్నారు.

(2-వ పేజీ చూడుడు)

'మలేరియా నిర్మూలన స్కీమును విస్తృతంగా అమలు జరపాలి'

రాష్ట్రప్రభుత్వానికిఆంధ్రవైద్యమహాసభ శిఫార్సు

ఒక్కక్షయ ఆస్పత్రినైనా ప్రభుత్వం స్వంతంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

తెనాలి, మే 22: రెండు రోజులుగా యిక్కడ జరుగుతూన్న 18 వ ఆంధ్రరాష్ట్ర వైద్యమహాసభ నిన్నరాత్రితో సమాప్తమైనది. ఆరకులో య, వాయునాడులలో వలె ఆంధ్రదేశంలో గూడా మలేరియాజ్వరం ప్రబలంగా ఉన్న ప్రాంతాలలో ఆ వ్యాధి నిర్మూలన స్కీమును ప్రభుత్వం విస్తృతంగా అమలు జరపాలని శిఫార్సు చేస్తూ, మహాసభలో తీర్మానము చేశారు.

వెంటనే ఆంధ్రదేశంలో కనీసం ఒక్క క్షయ ఆస్పత్రినైనా ప్రభుత్వ స్వంతయాజమాన్యంక్రింద యేర్పాటు చేసి నడపాలని విజ్ఞప్తిచేస్తూ యింకో తీర్మానం చేశారు. స్థానిక సంస్థల ఆధిపత్యాన నిర్వహింపబడుతూన్న ఆస్పత్రులలోని వైద్య సంబంధమైన ఉద్యోగాలను ప్రభుత్వ వైద్యాలయాల ఉద్యోగాల స్థాయికి తెచ్చి, రాష్ట్రీయం చేయాలని జీతములలోను, ప్రమోషన్లు మొదలైనవాటి విషయంలోనూ వ్యత్యాసం లేకుండా చేయాలని, ప్రభుత్వానికి విన్నవిస్తూ మరో తీర్మానం చేశారు. తక్షణం ఆంధ్ర రాష్ట్రం యేర్పాటు చేయాలని వివాదగ్రస్త విషయాలను పెబిసైట్ ద్వారా గాని, మధ్యవర్తిత్వం ద్వారాగాని పరిష్కరించాలని, కోరుతూ డా॥ కె. కృష్ణమూర్తిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని అధ్యక్షుడు త్రోసివేశారు. డా॥ జి. వి. హనుమంతరావుగారితో తిరిగి అధ్యక్షులుగాను, డా॥ కె. విశ్వనాథరావుగారిని గౌరవ ప్రధాన కార్యదర్శిగానూ, మహాసభవారు ఎన్నుకొన్నారు. ఈమహాసభకు ఆంధ్ర దేశంలోని వివిధ ప్రాంతాల నుంచీ దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరైనారు. హాజరైనవారిలో ముఖ్యులు: అ. భా. వైద్య సంఘాధ్యక్షుడు డా॥ టి. యస్. తిరుమూర్తి లెఫ్టినెంట్ కర్నల్ టి. యస్. శాస్త్రి మెడికల్ సర్వీసెస్ మాజీ డైరక్టరు డా॥ కె. వాసుదేవరావు, డా॥ డి. వీరయ్య చౌదరి, డా॥ డి. నారాయణరావు (సైంటిఫిక్ సొసైటీ అధ్యక్షుడు) డా॥ ఆర్. మహదేవన్ (మద్రాసు స్టాన్లీ మెడికల్ కాలేజీలో సర్జరీ ప్రొఫెసర్) డా॥ వెంకటప్ప లెఫ్టినెంట్ కర్నల్ శాస్త్రిగారు అధ్యక్షుపీఠాన్ని అధిష్ఠించవలసిందిగా డా॥ జి. వి. హనుమంతరావుగారి పేరును ప్రతిపాదించారు. డా॥ వి. వీరయ్యచౌదరిగారు బలపరిచారు.

మెడికల్ ఎగ్జిబిషన్

డా॥ టి. ఎస్. తిరుమూర్తిగారు మెడికల్ ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవంజేస్తూ, ఆంధ్రదేశంలో ఔషధాలను తయారుచేసే సంస్థలు చాలా తక్కువగా వున్నవని, ఆహారవిషయంలోనే గాదు ఔషధాల విషయంలో గూడా దేశం స్వయంపోషకంగా వుండడం చాలా అవసరమని అన్నారు.

దక్షిణభారతంలో, ముఖ్యంగా ఆంధ్రదేశంలో ఔషధాలను తయారుచేసే సంస్థలు ఎందుకు తక్కువగా ఉన్నవి. యీప్రదర్శనలో మందులు ఎక్కువగా ఎందుకు ప్రదర్శింపబడలేదు. యిత్యాదివిషయాలను, ఆంధ్ర ఆంధ్రేతర ఔషధోత్పత్తి సంస్థల అవసరాలను దర్యాప్తు చేయించుటకు

(2-వ పేజీ చూడుడు)

అన్యరాష్ట్రాలనుంచిహైద్రాబాద్‌కు వచ్చిన పోలీసుదళాల ఉద్వాసన

హైదరాబాదు. మే 22: శాంతి భద్రతలను కాపాడడానికై హైదరాబాదు ప్రభుత్వం ఇతర రాష్ట్రాలనుండి అరువు తెచ్చుకొనియుండిన సాయుధ పోలీసు దళాలూను 13 కంపెనీలు ఈ నెలాఖరులోపల తమ తమ రాష్ట్రాలకు తిరిగి పోతాయని అధికార మూలంగా ఇవాళ తెలియ వచ్చింది.

సబ్సిడీలరద్దు

కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన

మద్రాసు, మే 23: చెన్నరాష్ట్ర ప్రభుత్వంవద్ద దాదాపు 44,000 టన్ల మైలో నిలువ ఉన్నది. వారానికి దాదాపు 1,500 టన్నుల చొప్పున ఇది విడుదల చేయడానికి దాదాపు నాలుగునెలలు పట్టవచ్చు.

జొన్నలపై కంట్రోలు రద్దుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కారణంచేత, మైలో విడుదల తగ్గవచ్చు. ఆ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వంవద్ద నిలువఉన్న సరకు అంతా విడుదల కావడానికి మరికొంతకాలం పట్టవచ్చు. ఈ దృష్ట్యా జూలై జూలైనెలలో మైలో సరఫరా నిలుపుచేయమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు తెలుస్తున్నది. అయినప్పటికీ ఈ నెల మధ్య కేంద్రం చెన్నరాష్ట్రానికి దాదాపు 33,000 టన్నుల మైలో సరఫరా చేసినది.

మే 1 వ తేదీ తరువాత రాష్ట్రానికి సరఫరా అయ్యే మైలోకు మాత్రమే మణుగు ఒకటికి రెండు రూపాయల సబ్సిడీ ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిశ్చయించినది. అందువల్ల ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంవద్ద నిలువఉన్న మొత్తానికి ఈ సబ్సిడీ లభించదు. అయితే ఈ మొత్తాన్ని కూడా మణుగు ఒకటికి రెండురూపాయలు తగ్గించి 13 రూపాయలకే విక్రయించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించినది. ఇందుకుగాను రాష్ట్రప్రభుత్వానికి దాదాపు 24 లక్షల రూపాయల నష్టంవస్తుంది. మే 1 వ తేదీ తరువాత సరఫరాఅయ్యే మైలోతోపాటుగా ప్రస్తుతం లేవదగ్గ నిలువ వున్న 44000 టన్నుల మైలోకు కూడా

(2-వ పేజీ చూడుడు)

(2-వ పేజీ చూడుడు)

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

నందన సంవత్సర జ్యేష్ఠ శు॥ ప్రథమ
1952 సం॥ మే 24 శనివారం
॥ ప్రథమ రా 1-38 తో రా 3-26
త్యం సా 6-59 ల 8-41 కు.
శు॥ ద్వితీయ మే 25 ఆదివారం
॥ ద్వితీయ రా 2-48 మృ తె 5-17
త్యం ప 9-28 ల 11-11 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన నరపతి
యప్రియము తన మనంబున తగు దా
నొ॥ అతి నవిపేయకునికి పరాయణము
పరమదర్మపదమును కెల్లన్-(మహాభారతము)

నందన సం॥ జ్యేష్ఠ శు॥ ప్రథమ
శనివారం

రైల్వే బడ్జెటు

ప్రయాణీకుల చార్జీల లో మార్పులేదు. హెచ్చింపకలిగి నంతవరకూ ఇదివరకే హెచ్చింపడం జరిగింది. మార్పు అంటూ ఏమైనాచేస్తే అది ప్రయాణీకుల చార్జీలను తగ్గించడానికి మాత్రమే సంబంధించి వుండాలి. కాని రైల్వే శాఖా మంత్రి యథాస్థితికి భంగం కల్గించడానికి ఇష్టపడలేదు. ప్రయాణీకుల చార్జీలు, వారికి రైల్వే అధికారులు సమకూర్చే సౌకర్యాలు యథాప్రకారంగానే వుంటవి. రవాణా చార్జీలలోకూడా మార్పేమీ లేదు. రైల్వేల వర్గీకరణవల్ల దాదాపు 15 కోట్ల రూపాయిల ఖర్చు తగ్గింది వస్తు రవాణా చార్జీల ద్వారా వచ్చే ఆదాయంలో 16 కోట్ల రూపాయిలు తగ్గుతుం

పెంపుల వాయ్యూలు అంచనా లేని శుల్కాన్వ్య [illegible] సణవల్ల ఖర్చుల్లో [illegible] గిలే మొత్తం అంతక్ రైల్వే-ఏర్పాట్ల ఫలితంగా రవాణా చార్జీలవల్ల రాగల మొత్తంలో వచ్చిన తరుగు ఇంచుమించు సరిపోయింది. ఇందువల్ల రైల్వేల ఆర్థికస్థితిలో ఇంటరిం బడ్జెట్ ప్రతిపాదించిన నాటికీ నేటికీ మార్పు ఏమీ లేదని స్పష్టమైంది. ఆర్థిక పరిస్థితిలో మార్పు ఏమీ లేనప్పుడు ఆ యా వ్యయ అంచనాల్లో మాత్రం మార్పు ఏమి వుంటుంది? క్రిందటి ఫిబ్రవరిలో శ్రీ యస్. గోపాల స్వామి అయ్యంగారు ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్‌కూ ఇప్పుడు రైల్వేల కొత్తమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రతిపాదించిన 1952-53 సంవత్సరం పూర్తి బడ్జెట్‌కూ తేడా ఏమీ లేకపోవడానికికూడా అదే కారణం.

కార్మికుల సౌకర్యాల అభివృద్ధికి అదనంగా మరొక కోటి రూపాయిలను, సరుకు రవాణా శీఘ్రంగా జరగడానికి అక్కడక్కడ వుంటున్న ప్రతిబంధకాలను, ఆటంకాలను తొలగించడానికి ఒక కోటి రూపాయిలను ప్రత్యేకించడం మించి తాత్కాలిక బడ్జెట్‌కూ మొన్న పార్లమెంట్‌లో ప్రతిపాదించిన పూర్తి బడ్జెట్‌కూ భేదం ఏమీ లేదని లాల్ బహదూర్ శాస్త్రిగారే ప్రకటించారు. తాత్కాలిక బడ్జెట్‌పై జరిగిన విమర్శలను గమనించి తదనుగుణంగా పూర్తి బడ్జెట్‌లో మార్పులు చేయడానికి కొత్త రైల్వే మంత్రి ప్రయత్నమైన చేయకపోవడం శోచనీయం. ఒకే బడ్జెట్‌ను రెండు దఫాలు ప్రతిపాదించడంవల్ల ఎవరికీ ఎట్టి ప్రయోజనమూ లేదు. బడ్జెట్‌పై తిరిగి చర్చ కూడా అనవసరమే అవుతుంది.

మూడవతరగతి ప్రయాణీకుల విషయంలోనూ, రైల్వే కార్మికుల విషయంలోనూ ప్రభుత్వవిధానం ఇంచుమించు ఒకేవిధంగాఉండుంటున్నది. రైల్వే కార్మికులు ఎన్ని కోరికలనో కోరితే వాట్ని విచారించడం మించి, వాటి విషయంపై కార్మిక ప్రతినిధులతో ఆద్యంతాలు లేకుండా సంప్రతింపులు సాగించడం మించి ప్రభుత్వం చేస్తున్నది ఏమీ లేదు. ఎంత చేసినా ఏదో ఒక విషయం మీద అసంతృప్తి అంటూ వుండనేవుంటుంది. ఎన్ని చేసినా "ఇంకా ఇవి చేయలేదు" అనే విమర్శ రాకతప్పదు. అలాగని న్యాయమైన కోర్కెలను మన్నించకపోవడంసబబుగాదు. ఆవైఖరి ఏవిధంగానూ సమర్థనీయం గాదు. కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న అలవెన్సులను జీతంలో కలిపివేయాలని కార్మిక సంఘాలు కోరినవి. అలవెన్సులు అంతా జీతంలో చేర్చడం సాధ్యం అవుతుందో కాదో విచారించగలమని రైల్వే శాఖ స్టేట్ మంత్రిగా వుంటున్నప్పుడు శ్రీ సంతానంగారు వాగ్దానం చేశారు. ఈ విషయంలో విచారణ ఎంతవరకు జరిగిందో కొత్తమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు ఏమీ చెప్పలేదు. కార్మికుల నివాసములను వృద్ధి చేసినంతమాత్రాన వారి ఆర్థికస్థితిలో చెప్పుకొనతగ్గ మార్పేమీ వుండదు.

ఇక మూడవతరగతి ప్రయాణీకులకు సౌకర్యాలను కల్పించే విషయంలో ప్రభుత్వానికి సానుభూతి మాత్రం విశేషంగా వుంది. ఇందులో కొంతైనా క్రియా రూపంలో ఎప్పటికి కన్పిస్తుందా అని మూడవ తరగతి ప్రయాణీకులు రైల్వేలు ఏర్పడినప్పట్నుంచీ ఎదురు చూస్తున్నారు. ప్రయాణీకుల వల్ల రైల్వేలకు వస్తున్న 112 కోట్ల రూపాయిలలో మూడవ తరగతి ప్రయాణీకుల వల్లనే దాదాపు 99 కోట్ల రూపాయిల ఆదాయం వస్తున్నది. అయినా వారి సౌకర్యాలను వృద్ధి చేయడానికి రైల్వే శాఖవారు మూడుకోట్ల రూపాయిలకు మించి ఖర్చుచేయడం లేదు. రైల్వేల సంఖ్యను హెచ్చు చేయడంగాని, ఎక్కువ రద్దీవున్న స్టేషనులమధ్య అదనపు రైళ్లను నడపడానికిగాని మరి కొంతకాలం పట్టవచ్చును. కాని ప్రస్తుతం నడుస్తూ వున్న రైళ్లల్లోనైనా జనసమ్మర్దం తగ్గించేందుకు, ప్రయాణం ఇప్పటికంటే కొంచెం సుఖప్రదంగా వుండేటట్లు చేయడానికి ఇప్పటికంటే ఎక్కువ తీవ్ర కృషి జరగాలి.

ట్యూనీషియా సమస్య పై ఫ్రెంచి అధికారుల్లో విభేదాలు?

ట్యూనిస్ మే 22: ట్యునీషియాలో ఫ్రాన్స్ అనుసరించవలసిన విధానం మీద ఫ్రెంచి రెసిడెంట్ జనరల్ హోట్ క్లాక్, ఫ్రెంచి మాజీసైనిక శాఖామంత్రి టెంపుల్ లకు అభిప్రాయ భేదాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది. రెసిడెంట్ జనరల్ హోట్ క్లాక్ 400 మంది ట్యునీషియన్ జాతీయవాదులను ఈ వేళ విడుదలచేసి, కర్ఫ్యూను రద్దు చేశారు. కాని టెంపుల్ ఒక ప్రకటన చేస్తూ, ట్యునీషియాలో వివిధ వర్గాలకూ సామరస్యం కుదరకపోతే పరిస్కారం కుదరదని స్పష్టం చేశారు. ఎమన్యూల్ టెంపుల్ ట్యూనీషియాలో ఫ్రెంచి నిర్వహణానికి జనరల్ గార్బెతో కలిసి ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రదించే నిమిత్తం నేడు పారిస్ వెళ్లారు.

టెంపుల్ ట్యునిషియా మాజీ సైనిక సచివుడే పోలాండ్‌వారు.

400 మంది జాతీయవాదులు విడుదల అయినప్పటికి ఇంకా వెయ్యిమంది నిర్బంధంలోనే ఉన్నారు.

తెనాలి వైద్యసభ తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

పూనుకోవాలని, మహాసభకు హాజరైన ఆరోగ్యశాఖామాత్రిని, డా॥ తిరుమూర్తిగారు అర్థించారు.

మన దేశం నుంచి, ఔషధాలకు పనికివచ్చే మూలికలు తెదితిరక ముడిపదార్థాలను విదేశీయులు ఓడలు నింపుకొని తీసుకొనిపోయి వాటి నేమంగులు గాతయారుచేసి మనకు దిగుమతి చేయడంచాలా శోచనీయమైన సంగతి అని మూమూలుగా కొవలసిన మందులన్నైనా మనకు సరిపోను తయారుచేసుకోలేమా అని తిరుమూర్తిగారు అన్నారు.

సౌత్ ఇండియా రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్ (బెజవాడ) ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ (కలకత్తా) మెడికల్ సప్లయి కన్సర్న్ లిమిటెడ్ (కలకత్తా) ఆల్బర్ట్ డేవిడ్ కం. లిమిటెడ్ హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాక్యూటికల్ వర్క్స్ లిమిటెడ్ యింకా అనేక ఔషధోత్పత్తిసంస్థలు యీ ఎగ్జిబిషనులో తమ నుండులను ప్రదర్శించారు. ఆల్బర్టు డేవిడ్ కంపెనీ, ఇండియన్ కెమికల్స్, లిమిటెడ్ కంపెనీవారలు ప్రతినిధులకు విందు చేశారు.

ముద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుగారు, విజ్ఞానశాస్త్ర సంబంధమైన మహాసభను ప్రారంభించారు. "పూర్వం భారతదేశంలో ప్రవర్తిల్లిన వైద్యశాస్త్రాన్ని, చికిత్సాపద్ధతులను పునః అమలులోకి తెచ్చి, క్షీణదశలో ఉన్న ఆ వైద్యాన్ని అభివృద్ధి చేయడం అవసరమని కృష్ణారావుగారన్నారు.

రాష్ట్రంలోఉన్న వైద్యసంస్థల్లో వైద్యశాస్త్ర పరిశోధనకు తగిన సౌకర్యాలు లేనందుకు మంత్రిగారు విచారపడ్డారు. రాష్ట్రంలో ప్రజారోగ్యాభివృద్ధికి వైద్యులు విచ్చిక్కమైన సహాయం చేయాలని, ఆరోగ్యశాఖాధికారులతో మనఃపూర్వకంగా సహకరించాలని, కృష్ణారావుగారు విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుత కరవుకాలంలో వైద్యులు తమ పలుకుబడినుపయోగించి ప్రజలు గోధుమను బియ్యమునుకలిపిఆహారంగా స్వీకరించేట్లు చేస్తూ గోధుమ జనాదరణపొందేట్లుతోడ్పడాలని కోరారు.

కమ్యూనిస్టులకు నెహ్రూ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

చారు. కమ్యూనిష్టుపార్టీకి మెత్తం ఓట్లలో 4.45 పరసెంటు ఓట్లు వచ్చాయి. సోషలిస్టులకు 10.5 పరసెంటు వచ్చాయి. కే. ఎం. పి. 5.8 పరసెంటు ఓట్లు వచ్చాయి. జనసంఘానికి 3 పరసెంటు, షెడ్యూల్డు తరగతుల ఫెడరేషనకు 2.3 పరసెంటు, స్వతంత్రులకు 15 పరసెంటు ఓట్లు వచ్చాయి. యీ విధంగా ప్రతిపక్షం పంచకోశకమాయంగా తయారై వూరుకుంది. ఎఱ్ఱజెండా ఎరుపు దగ్గరనుంచి, నల్లని నలుపుదాకా, రంగులు అందులో మెనవడివున్నాయి. తీవ్రవామపక్షం దగ్గరనుంచి, తీవ్రదక్షిణపక్షం దాకా అందులో అభిప్రాయాలు ముడిపడివున్నాయి. పరిస్థితులు అట్లా వుండి ఈ ప్రతిపక్షాలన్నీ దగ్గరకు వచ్చాయి. ఇందులో అప్పుడప్పుడు వీలునుబట్టి పెళ్లిళ్లుగూడా జరుగుతున్నాయి. ఆ జరిగిన సమావేశంనే విడిపోతున్నాయి. ఆఖరికి అధికసంఖ్యాకులకు వ్యతిరేకమైన భావాలు వీరి అందరిలోను వుండటంవల్ల మాత్రం విచిత్రమైన ప్రతిపక్షం రూపంమాత్రం దాలుస్తున్నారు అని ఆయన ఈ ప్రతిపక్ష స్వరూపాన్ని వివరించారు.

రాష్ట్రపతి ఉపన్యాసాన్ని కమ్యూనిష్టుపార్టీ సభ్యుడు శ్రీ గోపాలక్ ప్రజలమీద యుద్ధం ప్రకటించడంగా వర్ణించడాన్ని, బుద్ధి జనితోన్మాదం, తుక్కు తలతిక్క వ్యవహారం అని నెహ్రూ వ్యాఖ్యానించారు. తనతో పాటు కూర్చుని, బంతి, బంతి చదివి ఏ బంతిలో రాష్ట్రపతి ఉపన్యాసం ప్రజల మీద యుద్ధాన్ని ప్రకటిస్తున్నదో నిరూపించి చూపించ వలసిందని గూడ నెహ్రూ ఈసందర్భంలో ఒక సవాలు విసిరారు. కమ్యూనిస్టుపార్టీ నిమిషానికి ఒక రంగుమార్చే పార్టీ అని జరిగిన కొన్ని సంవత్సరాల ఈ పార్టీ చరిత్ర వల్ల తేలిపోయింది. ఇప్పుడు అది చరిత్రలో భాగమైపోయింది. ప్రజలమనస్సులో వున్నాయ్, వాటికి జ్ఞప్తికి తక్కువ. ఆరోజుల్లో అధికారం మన చేతుల్లోకి వచ్చింది. అది అయితే శాంతంగానే వచ్చింది. కాని దేశం విభజితమై, పెద్దఎత్తున జనాభా, ఒక ప్రక్కనుంచి, ఇంకో ప్రక్కకు, కదలడం ప్రారంభమైంది. అప్పుడు దేశంఅంతా ఆపదలపాలై వుంది. అట్టి సందర్భంలో ఈ దేశంలో పొరనామవాచ్యుడోతున్న ప్రతి ఒక్కని ధర్మం ఏమిటంటారు? అటువంటి సమయాల్లో దేశం ఐకమత్యంగా వుండాలి. దేశం ఒడుదుడుకులకు లోనుగాకుండా చూచుకోవాలి. చరిత్రదృష్ట్యా చూస్తే, ఈ ఐకమత్యం, ఈ స్థిరత్వం వీటిని కాపాడటం ప్రతిఒక్క పౌరుని బాధ్యత అయివుందని చెప్పక తప్పదు. మీ ఆర్థిక ధర్మాలు ఏమిటి? సామాజిక నీతి ఏమిటి? అన్నదికాదు అట్టి సందర్భాలలో గణనకు వచ్చేది. దేశం ఒక దారికి వచ్చేటట్లు చూడ లేక పోతే, అభివృద్ధి యెక్కడనుంచి వస్తుంది? అభివృద్ధిని సాధించడానికి దేశం శాంతంగా వుండాలి. దేశం స్థిరంగా వుండాలి. అయితే ఇప్పుడు ప్రతిపక్షం బెంచీలలో కూర్చున్నవారంతా అప్పుడు ఏమిచేసారు? ఆరోజుల్లో కాశ్మీర్ సమస్య తలయెత్తింది. ఆ రోజుల్లో హైదరాబాదు సమస్య పరిష్కార జటిలంగావుంది. ఏ రోజున పాకిస్తాన్‌తో ఏమి పుట్టుకు వస్తుందో, తెలియకుండా వున్న రోజులవి. పాకిస్తాన్ మన మీద యుద్ధానికి దిగినా, దిగవచ్చునను కుంటున్న రోజులు అవి. మనకైతే వారితో యుద్ధం చేయాలని లేదనుకోండి, పాకిస్తాన్ ప్రజలు, ప్రభుత్వమూ, మనకు మల్లేనే భావిస్తున్నారా? ఏమో తెలియని రోజులు అందువల్ల యెట్టి పరిస్థితులను యెదుర్కొనడానికైనా మనం సిద్ధంగా ఆ రోజుల్లో వుండవలసి వచ్చింది.

దేశం ఈ విధంగా ఆరోజుల్లో అష్టకష్టాల్లోను పడివుంది. గుర్తు వుంచుకోండి, ఇది ఒక పార్టీ కష్టంకాదు; కాంగ్రెసు కష్టంకాదు; దేశం అంతా ఎదుర్కొంటున్న కష్టం, అట్టి కష్టపు రోజుల్లో, ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్న సభ్యులు చేసిన సహాయం ఏమిటి? మతైకసభలు వున్నాయి. అవి దేశవినాశకశక్తులకు సహాయం చేశాయి. కమ్యూనిస్టు మిత్రులువున్నారు. ఈ మిత్రులు చిన్నఎత్తునా, పెద్దఎత్తునా గూడా దేశం అంతటా గల్లంతులు ప్రారంభించి, ఈ కష్టకాలాన్ని తమకు అనుకూలంగా త్రిప్పవచ్చునని చూచారు. ప్రభుత్వం ఎట్లాగూ కష్టాల్లోపడివుందగదా అని దాన్ని ఇంకా ఎక్కువ కష్టపెట్టమాచూచారు. ఆరోజుల్లో ఈకమ్యూనిష్టు మిత్రులతెలంగాణా బ్యాపారం తీవ్రరూపాన్ని దాల్చింది. దేశంఅభ్యుదయం ఏవిధంగా వుందో, అప్పుడు పేరు ఏమి చేసారో ఆలోచించండి. దేశాన్ని నీరు అప్పుడు పీరు ముక్కలుచేద్దామని చూచారు. అప్పుడు వారి అంతఃకరణ ఎట్లా పనిచేసిందంటే, వారిసాను భూతి ఎటువంటిది అన్నది ఇప్పుడు ప్రశ్నకాదు. కొంతమందిఉభ్యులు చరిత్ర అని, అచరిత్రకర్తలని ఉపన్యాసాలకు దగారు. మనంగూడా అచరిత్రమువల్ల ఎటు తీసుకుపోతున్నదో చూద్దాం? ఆచరిత్రవల్ల ఏదిముఖ్యమైనదని తేలుతోందో చూద్దాం. ఆ ముఖ్యమైంది చరిత్ర ప్రకారం ఒకటే కన్పిస్తున్నది అది ఈదేశం చిద్రుపలు కావడం చూడటం, అది ఈదేశంయొక్క ఐకమత్యం చెడడంకూడా చూడటం. కాంగ్రెస్ ఒక్కటే ఈవిషయంలో కాపాడింది, కాంగ్రెస్ ఒక్కటే దేశం ఇన్నిశక్తులమధ్య మక్కువు కావడం చూచింది.

అయితే యీ ప్రభుత్వం తమకేమీ చేయలేదని నేను అనడంలేదు. తప్పులు చేసింది. తప్పులతోపాటు ఒప్పులు గూడా చాలాచేసింది. అట్టి ఒప్పుల్లో దేశం నాశనమైపోకుండా చూడటం ఒకటి అని సభవారికి విన్నవించదలచుకున్నాను. ఈ ప్రభుత్వం, అట్లా అనడంవల్ల మర్యాదకు భంగంలేదని మీరంతా అంగీకరిస్తే, కాంగ్రెసు పార్టీ చరిత్రకు సంబంధించిన ఈ విషయాన్ని సాధించింది. దీన్ని సాధించడంలో, దేశభవిష్యదభివృద్ధికి గట్టి పునాదులనుగూడా నిర్మించింది. ఈ రోజుకుగూడా కాంగ్రెస్ చరిత్రాత్మకాలైన కొన్ని సిద్ధాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ప్రజలు దానికి ఆస్థానం వున్నదని గుర్తించివున్నారు. ఏ క్షణంలో ఆ పనిని అది నిర్వర్తించడం మానుకుంటుందో, ఆ క్షణంలోనే అది కుంటువడిపోతుంది.

ఈ సభలో కొంతమంది సభ్యులు యుద్ధంతో సర్వస్వరోగమంతా పరిహరిపోతాయన్నభావంతోమాట్లాడారు. అయితే అట్టి యుద్ధాలతర్వాత ఏమాతుంతో చెప్పడం నాబోటివాడికి కష్టం. పెద్దఎత్తున దౌర్జన్యం, పెద్దఎత్తున వినాశనం, పెద్దఎత్తున అరాచకం, పెద్దఎత్తున నానావస్థలు ఉత్పత్తిల్లి, ప్రజలను పాతాళంలోకి త్రోసి, వారిని భ్రష్టులను చేస్తుందని మాత్రం చెప్పగలను. అందువల్ల యుద్ధం ఎప్పుడు మంచిమార్గంకాదు. వ్యక్తిగతంగాగాని, జాతివిషయంకంగాని అట్టిఆలోచనలు చేయడమే తగినపనికాదు. ఎందువల్లనంటే అందువల్ల సమాజం బండబారి పోతుంది. అందువల్ల సమాజంభ్యుత సంస్కారమైపోతుంది. అందువల్ల అంతర్జాతీయంగా అసభ్యత తలఎత్తి విలయతాండవం చేస్తుంది.

కమ్యూనిస్టులలో కొంతమంది మంచివాళ్లు వున్నారు. వారియందు నాకు గౌరవంవుంది. ఈ గౌరవం ఎంతివున్నా, వారి మార్గాలు ఒకర్కప్పుడు నాకు, కాంగ్రెసుగుణ్యంగా లేవనిస్తూనే వుంటుంది. ప్రపంచంలో మానవజాతి పురోభివృద్ధికి నాయకత్వం వహిస్తున్నట్లు నెత్తిన నోరు పెట్టుకొని మ్రోగుతూవున్న పార్టీ పద్ధతులు బూజుపట్టిన పాత దారుల్లో నడుస్తూ వుండడం చూచి నాకు ఆశ్చర్యం వేస్తూవుంటుంది. ఈ కమ్యూనిస్టు తాలూకు ఈ నాయకులు పూర్వం మతపిచ్చి ఎక్కువైన గురువుల్లాగా వ్యవహరిస్తూ వుంటారు. నా మటుకు నేను ఏ మత నిరంకుశత్వానికి ఎప్పుడూ తలవంచలేదు. ఇప్పుడు ఈ కొత్తిరకం మతనిరంకుశత్వానికి తలవంచవలసిన అవసరం కనుపించడంలేదు. ఇంతకీ చెప్పవచ్చిన విషయం ఏమిటంటే, యీ కమ్యూనిస్టులు దేశంలో అనుసరిస్తున్న పద్ధతులు, జాతిని హీనపరిచేవిగా, దేశప్రజను బండపరిచేవిగా వున్నాయి. అయితే నా అనుచరులు, వ్యక్తిగతంగాగాని ముఠాలుగాగాని అనుసరిస్తున్న పద్ధతులు సక్రమంగా వున్నాయని నేను సమర్థించడంలేదు. వారు గూడా కొన్ని అక్రమమార్గాలను అనుసరిస్తున్నారు. అయితే, మనసారాఒకపార్టీ, ఒక వర్గం ఇట్లాజాతిని హీనపరిచేపద్ధతులను అనుసరించి తీరాలని నిశ్చయం చేసుకొని, అట్టిపద్ధతులను అనుసరించడంలోనికి, ఏదో మానవీయమైన బలహీనతను పురస్కరించుకొని, అట్టి మార్గాలలోకి దిగడానికిన్నీ ఎప్పుడూ భేదంవుంది.

ఇక్కడ అందరిలో కలిసి పనిచేయాలనే నా అభిలాష. అయితే దౌర్జన్యంతోను, అసభ్యతతోను సహకరించడం అనేది మాత్రంలేదు. ప్రతిపక్షంలో వున్న వాళ్లుగూడా ఇట్లాగే పని చేయాలని కోరుతున్నాను. మా సిద్ధాంతాలమాట ఏమిటంటారు? వాటిని గట్టిగా ముడివేసుకు కూర్చోండి. వాటిని వదులుకోవలసిందనిగాదు నేను చెబుతున్నది. దౌర్జన్యానికి దిగవద్దని. మంచి కారణం కోసమైనాసరే, దౌర్జన్యానికి దిగడం, నవ్యమైన పద్ధతి కాదు. అందువల్ల వినాశనం, అంతర్యుద్ధం సంభవిస్తాయి. ఇట్టి అంతర్యుద్ధాలు, అంతర్జాతీయమైన యుద్ధాలకన్నా హీనమైనవి.

భారతదేశం అతి విశాలమైంది. అనేక రకాల భావాలకు, మనుష్యులకు ఆలవాలమైంది. ఇన్నిటి ఎన్నో శక్తులు, విరుద్ధమార్గాలలో పనిచేస్తున్నాయి. అయితే సాంస్కృతికంగా యివి అన్నీ ఒక్కటే అని చెప్పక తప్పదు. దేశం అనేకవర్గాలుగా విభజితమైవుంది. ఈవర్గాలలో కొన్ని విధ్వంసక శక్తులు గూడా వున్నాయి. అందువల్ల ఒక వ్యక్తి, ఒక ముఠా ఏమిచేస్తున్నది అన్నది చూస్తూ ఊరుకోవలసిన విషయంకాదు. ఇందులో ఎవరు ఏదిచేసినా, వాటికి ప్రాముఖ్యంవుంటుంది. అందువల్ల ఇప్పుడు ప్రతి ఒక్కరూ విధ్వంసశక్తులకు బలం చేకూరకుండా చూడాలి. ఇంకో విషయం, దౌర్బల్యం అన్నదానే తుల్లో గూడా విపరీత విపర్యాసాలకు దారి తీస్తుంది. అందువల్ల ఒక విధమైన దౌర్జన్యభావం అందరిని ఆవరిస్తుంది. యీ అన్నికారణాలవల్ల దేశంలో శాంతిభద్రతలను కాపాడవలసివుంది. దేశంలో దౌర్జన్యాన్ని, దేశంలో వ్యుత్పత్తిని, అరికట్టవలసిన బాధ్యత, ఈ ప్రభుత్వం మీదనేగాదు, ఏ ప్రభుత్వంమీదనైనాసరే వుంది.

నెహ్రూ తన ఉపన్యాసంలో ప్రభుత్వం రచించి, అమలుజరిపిన అనేక పథకాలను గూర్చి వివరించారు. జరిగిన నాల్గు, అయిదు ఏండ్లలోను ప్రభుత్వం సాధించిన ఇట్టి విషయాలను పేర్కొని, దేశంలో జలవిద్యుత్ కర్మాగారాలు లేకుండా, పరిశ్రమలు ఎట్లా పెరుగుతాయి అని ప్రశ్నించారు. సింద్రీ ఫ్యాక్టరీని, నదీలోయ ప్రాజెక్టులు తిక్కిన ఇతర దేశాలవాళ్ళమాట అట్లా వుంచండి, రష్యా, చైనాలనుంచి వచ్చిన నిపుణులే చాలా మెచ్చుకున్నారు. ప్రతిపక్షంలో కూర్చుని ప్రభుత్వాన్ని అయినదానికి కాని దానికి విమర్శిస్తున్నవారు, యీసింద్రీ కర్మాగారాన్ని, యీనదిలోయ ప్రాజెక్టుల పనిని చూసిరావలసిందని కోరుతున్నాను. చూచివచ్చిన తర్వాత విమర్శించవచ్చు అందాకా ఎందుకు? ఢిల్లీలో లేబరేటరీ వుంది. యిదిమనదేశంలో నెలకొల్పబడిన అన్ని శాస్త్ర పరిశోధన మందిరాలలోను ముఖ్యమైంది. శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి చెందకుండా పరిశ్రమలు ఏదేశంలోనన్నా అభివృద్ధిలోకి వచ్చాయేమో మాకు తెలియదు. సింద్రీకి వెళ్లి చూచినా, చిత్తరంజన్ లోకోమోటివ్ కర్మాగారానికి పోయి చూచి, చెంగుకూరులో యంత్ర నిర్మాణ కర్మాగారాన్ని చూచినా, ఇన్ని కష్టాల్లోను పడివుండి, యీ ప్రభుత్వం యీ నాల్గు సంవత్సరాల్లోను ఏమి సాధించగల్గిందో దిజ్మాత్రంగా తెలుస్తుంది.

ఇటువంటి ప్రభుత్వం చేసింది అని నోటిమాటకైనా అనడంలేదు సరిగదా, ఈ ప్రతిపక్షం తాలూకు సభ్యులు, పూర్తిగా ఆదేపనిగా ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. ఈ విమర్శ అయినా నిర్మాణాత్మకంగావుంటే బాగుండును.) అదీకాదు. ఏ విమర్శ చేసినా, వినాశనాత్మకమే గాని, అంతకు మించి ఏమీ ఇందులో కన్పించదు, పోతే, ఇట్టి పనుల్లో ఏ ఒక్కప్రని రష్యాలోగాని, చైనాలోగాని, జరిగివుంటే, దానిని గూర్చి ప్రచారం చేయడంలో వీరిని పట్టాలన్నా పగ్గాలు కన్పించవు.

ఇటువంటి సభ్యుల్లో కొంతమంది విదేశాలకు గూడా పోతూ వుంటారు. పోయి వీరు చేసేపని ఏమిటో తెలుసా. ఈదేశాన్ని తిట్టడం ఇన్ని దేశాలనుంచి ఇన్నిమంది జనం మనదేశానికి వస్తున్నారు; పోతున్నారు; వీరిలో ఏ ఒక్కరు తమదేశాన్ని, ఈ ప్రబుద్ధులు మనదేశాన్ని ఇతరదేశాల్లో తిడుతున్నట్లు తిడుతున్నా జాడకన్పించదు. ఏ దేశంలోను అభిప్రాయభేదాలు లేకుండా వుండవు. పోట్లాటలు లేకుండా వుండవు. అయితే, ఈ అభిప్రాయభేదాలు ఈ పోట్లాటలు దేశంమీద వారికివున్న భక్తిని విశ్వాసాన్ని కొట్టిపారవేయ్యవు. వారి దేశంమీద భక్తి వారికి వుంటుంది. వారి దేశంమీద విశ్వాసం వారికి వుంటుంది. అంతేగాని వీరికి ముల్లేవిదేశాలకుపోయి, స్వదేశాన్ని అగౌరవపరిచే జనాన్ని నేను ఎక్కడా చూడలేదు. అంతేకాదు, ఈ ప్రతిపక్షాల్లో కొంతమందికి జాతీయపతాకం అన్నా, జాతీయాభిజ్ఞ ధర్మచక్రం అన్నా గూడా గిట్టదు. ఇవి ఒక పార్టీ చిహ్నాలుకావు. జాతిచిహ్నాలు. వీటినిగూడా అవమానపరచడం పనిగా పెట్టుకున్నవారు ఈ ప్రతిపక్షంలో వున్నారు. ఒక యితరదేశాన్ని పొగడడం, ఆ దేశాన్నుంచి ఏదో నేర్చుకోవాలని భావించడం ఒక విషయం కాని ఆ దేశం తన స్వంతదేశంకన్నా ఎక్కువైనదని భావించడం మరో విషయం.

ఇక ఈ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు చాలామంది కాంగ్రెసుదేశంలో అధిక సంఖ్యాకుల ప్రాతినిధ్యం వహించడం కాదా, దానికి మొత్తం ఓట్లలో 47 పరసెంటో 49 పరసెంటో ఓట్లు మాత్రమేవచ్చాయని లెక్కలు వల్లిస్తున్నారు. కాంగ్రెసుకు దేశంలో ఎక్కువఓట్లు వచ్చాయన్నది కాదనే వారు ఎవరు లేరు. ఈ పార్లమెంటులో కాంగ్రెసు తక్కిన అన్ని పార్టీలు కలిసి ప్రాతినిధ్యం వహిస్తున్న జనం కన్నా కొన్ని రెట్లమంది ప్రజకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. పోతే ఈకమ్యూనిష్టులు ఎంతమందికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆలెక్కల ప్రకారమే వీరు ప్రాతినిధ్యంవహించే ప్రజ 5 పరసెంటుకు మించిలేదు. అయినా ప్రజల అందరి తరఫునా తామే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కూట్లాడటం, ప్రజలకు తాము తప్ప వేరే ప్రతినిధులు లేరని కళ్లుమూసుకోవడం, వీటిని ఏమంటాం? ఆలోచనలు పిచ్చితలలు వేయడం అంటాం. కామర్లు కమ్మిన కళ్లతో లోకాన్ని చూడటం అంటాం. అంతకన్నా ఈ దృష్టికి వేరే అర్థంలేదు.

ఈ సందర్భంలో నెహ్రూ ఈ కమ్యూనిస్టులు రాష్ట్రాలలో గవర్నర్లను, రాజప్రముఖులను అవమానపరచటంగూర్చి గూడా కొంత ప్రసక్తి తెచ్చారు.

కమ్యూనిస్టులు అనుసరించిన ఈ పద్ధతి మర్యాద అనిపించుకోదని, అభిప్రాయ భేదాలువుంటే, వాటిని ప్రదర్శించడానికి అనుసరించే మార్గాలలో వీరి మార్గం [illegible]

నగరంలో నీటిసరఫరా

నిర్బంధాల తొలగింపు: మిల్లులకు సప్లయి

మద్రాసు, మే 23: గెడ్ హిల్స్ చెరువు, చోళవరం, పూండీ రిజర్వాయర్ లలో నీటిమట్టం పెరిగిన కారణం చేత క్రిందటి ఏడాది అక్టోబరునెలలో విధించిన నిర్బంధాలన్నిటిని మద్రాసు కార్పొరేషన్ రద్దుచేసినది.

1951 అక్టోబరు 24 వ తేదీ తరువాత కొత్తఇళ్లకు నీరుసరఫరా చేయమనికోరే దరఖాస్తులను అంగీకరించకుండా వుండడానికి కార్పొరేషన్ అప్పట్లో నిశ్చయించినది. ఇకముందు కొత్తకనెక్షన్లు ఇవ్వడం జరుగుతుంది.

నీటికొరత కారణంగా అంతకు ముందు వాడకంలో నూటికి 80 వంతుల వరకు నీటిసరఫరా తగ్గించబడిన పారిశ్రామిక సంస్థలు, తదితర సంస్థల విషయంలో అవి లోగడ వాడుతూ ఉండినంత నీరుసరఫరా చేయబడుతుంది. ముఖ్యంగా బకింగుహాం అండ్ మిల్సుకు లోగడ రోజుకు మూడుమిలియన్ గాలన్ల నీరు సరఫరా అయ్యేది. ఆ మిల్సుకు అవసరమైతే అంతకన్న ఎక్కువనీరు కూడా సరఫరా చేయడానికి కార్పొరేషన్ నిశ్చయించినది.

పూలతోటలకు, రోడ్లు తడిపడానికి స్విమింగ్ పూల్సుకు నీరు సరఫరా చేయడంపై లోగడ విధించిన నిర్బంధాలు మాత్రం మరికొంతకాలంవరకు అమలులో ఉంటవి.

విపరీతమైనదని ఆయన విశదంచేసారు. తాను ముందు విన్నవించి వున్నట్లు, దేశ సమస్యలను ఎదుర్కొనడంలో ఈ సభలో ప్రతిఒక్కరి సహకారాన్ని ఆర్థిస్తున్నానని, దేశం ఆర్థికాభ్యుదయంకోసం ఈ ప్రభుత్వమే కాదు, ఏ ప్రభుత్వమైనా సరే శాయశక్తులా ప్రయత్నిస్తుందని, అయితే, ఏదో మంత్రపుకఱ్ఱ వలుగా, అన్నింటినీ ఒకేసారి సాధించడం ఎవరికైనా అసాధ్యమేనని, ఆయన స్పష్టంగా ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అమలులో వున్న ప్య

తయారు చేసినది
మహబూబ్ పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
వ్యాపార పోగట్టాలకు:
జెన్సు ఫౌంటెన్ పెన్ డిపో
ఆనంద భవన్, ప్రిన్సెస్‌స్ట్రీట్, బొంబాయి.

సి. జే. పేత్,

బహుమతి

ఏ కారణం వలన ఎంత కాలంగా బిలిచిపోయినా, "మంకీ రేచని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహుమతి అవకచ్చును. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు. 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది, శాశ్వత గుణమిచ్చేది. రు. 6-0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.

బాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

KAVIRAJ C. KABYATIRTHA
70, cornwalis street. Calcutta-6.

కుష్ఠ * బొల్లి

వగైరా మీమామచ్చలు, ఇన, సవాయి వ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉ చిటం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

గంజాయి మొక్కలు పెంచినందుకు అరెస్టు: శిక్ష

శ్రీకాకుళం, మే 16: పాతపట్నం తాలూకాలోని అక్కల పేరిరెడ్డి అను పతినిని పోలీసులు గంజాయి మొక్కలు పెంచినందుకు గత శనివారంనాడు అరెస్టుచేశారు.

అతని యింటిని, స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కె. సుబ్బారావుగారు సోదాచేయగ ఒకటిన్నర సేరు గంజాయి పత్రి దొరికినదని తెలియుచున్నది. వెంటనే సుద్దాయిని చార్జిషీట్‌తో స్థానిక సబ్ మేజస్ట్రీటు కోర్టులో హాజరుపరిచారు. స్థానిక సబ్ మేజస్ట్రీటు సి. కృష్ణమూర్తిగారు ఖైదీయవాదములు విని ముద్దాయి నేరము చేసినాడని నిర్ణయించి ముద్దాయికి 2 నెలలు కఠినఖయిదు విధించుచూ అనాడే తీర్పుచెప్పారు. స్వ. వి.

ప్రొద్దుటూరు సమీపగ్రామంలో అగ్ని ప్రమాదం

ప్రొద్దుటూరు, మే 20: ఈవూరుకు 3 మైళ్ళదూరంలో యున్న బొజ్జవారి పల్లె గ్రామంలో అగ్నిప్రమాదంవల్ల 40 గడిశెలు తగులబడి పోయినవి. 3 పుట్ల జొన్నలు, 4 పుట్ల పొద్దుకూడ కాలిపోయినవి. యీ సంఘటన యీ ఉదయం 7 గంటలకు జరిగింది.

వెంటనే కడపజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీయుతులు కె. బాలనారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ. టి. పుల్లారెడ్డి, కడపజిల్లాబోర్డు అధ్యక్షులు బి. రామారెడ్డి తిదితర కాంగ్రెసు వర్కర్లు జన్ములమదుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు బొజ్జవారిపల్లెవల్లి 20 మూటలు ధాన్యం వసూలుచేసి బాధితులకు యిచ్చారు.

అనంతపురంజిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశం

హిందూపురం, మే 16: ఏప్రిలు నెల 22 వ తేదీన జరిగిన అనంతపురం జిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశములో ప్రస్తుతము రూరల్ వెల్ఫేర్ ఆఫీసరు ఆధిపత్యంక్రిందనున్న అగ్రికల్చరల్ సిబ్బందిని తిరిగి అగ్రికల్చరల్ శాఖ అధీనమునకే మార్చవలయునని తీర్మానించబడలేదనియు, జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరుగారు ప్రాక్యూరుమెంటు పని విషయంలో అసంతృప్తిని వెల్లడించినారనియు, 2 నెలల్లో జరిగిన కార్యక్రమ నివేదికపై జరిగిన చర్చయేగాని తీర్మానము కాదని పరిగణింపడి రూరల్ వెల్ఫేర్ ఆఫీసరుగారు వ్రాయుచున్నారు.

బంగనపల్లి ఇరిగేషన్ సభ

అలవకొండ వెంకటసుబ్బయ్యగారు ఇలా తెలుపుతున్నారు: బంగనపల్లి పంచాయితీబోర్డు తరపున అహమ్మద్ హుస్సేన్ అధ్యక్షతన ఒక రాయబారవర్గం, యీ నెల 9 వ తేదీన మద్రాసుపట్నం పబ్లిక్ వర్క్సు మంత్రిగారు రెడ్డిగారిని కలుసుకొన్నారు. జూన్ 14 వ తేదీన జరుగబోయే బంగనపల్లి ఇరిగేషన్ మహాసభకు ప్రారంభకులుగా రావలసిందని అర్థించగా అందుకు మంత్రిగారు అంగీకరించారు. అదే రోజున జరగనున్న కర్నూలు జిల్లా పంచాయితీల మహాసభకు ప్రారంభకులుగా రావడానికి, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి యస్. శంకరరెడ్డిగారు సమ్మతించారు.

బుడమేటి సంఘ సభ

గుడివాడ, మే 16: మొన్నటికిక్కడ అడుసుమిల్లి సుందరరామయ్యగారి అధ్యక్షతన బుడమేటి సంఘసభ జరిగింది. బుడమేటిరైతుల మహాసభను గన్నవరంతాలూకా కొయ్యగూరప్పాడులో జరుపుటకున్నూ, మహాసభకు యమ్. యల్. ఎ, లను అందరను ఆహ్వానించుటకూ, అధ్యక్షుడుగా పట్లిక్ వర్క్సుమంత్రి రంగారెడ్డిగారినీ ప్రారంభకుడుగా రెవిన్యూమంత్రిగారినీ కోరుటకూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహ దళంరాక

మూర్తూరుపేట, మే 19: ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహ దళంవారు మొన్ననికిక్కడికి వచ్చారు. ముందు కొందరుప్రముఖులతో సంప్రదించారు. సా॥ త్రం అరవఘుమి చంద్రారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. నేతి చెలపతిరావుగారు ఆంధ్రరాష్ట్ర సంపాదనకుగాను తాము చెన్నపురిలో చేసిన కృషిని వివరించారు. స్వామి సీతారాంగారు ఈ నెల 25-వ తేదీకి లోపుగా భారత ప్రభుత్వంవారు రాష్ట్ర విభజన విషయమై యేచర్య తీసుకొనని యెడల సర్వోదయ సిద్ధాంతాల ననుసరించి పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో తపస్సును ప్రారంభించుచున్నానని, జూన్ ఒకటవ తేదీనుండి సత్యాగ్రహ కార్యక్రమం సాగుననీ చెప్పారు. మూర్తూరుపేటలో పదిమంది అభీష్ట ప్రకటనపై చేవ్రాళ్లుచేస్తూ సత్యాగ్రహము చేయుటకు సంసిద్ధత తెలిపారు. (స్వ. వి.)

సంగం జాగర్లమూడి స్కూలు కమిటీ

శెలపాడు, మే 15: సంగం జాగర్లమూడి రైల్వేస్టేషనువద్ద నిర్మించబోవు శ్రీ కొత్త వెంకయ్యచౌదరి స్మారక హైస్కూలును ఈ క్రింది వారితో కమిటీ ఏర్పడినది. అధ్యక్షుడు కొత్త బుచ్చయ్యచౌదరిగారు, ఉపాధ్యక్షులు ఎస్. రాధాకృష్ణమూర్తిగారు, కార్యదర్శి నాగమోహనరావు సిద్ధయ్యచౌదరిగారు, సహాయ కార్యదర్శి వి. నాగబసవయ్యగారు.

సహకార సంఘాల ద్వారా వ్యవసాయ పనిముట్ల విక్రయం

డిప్యూటీ రిజిస్ట్రారుకు శ్రీకాకుళం జిల్లా ఆహారసంఘ విజ్ఞప్తి

శ్రీకాకుళం, మే 18: జిల్లా ఆహారాభివృద్ధి సంఘ సమావేశం 17 తేదీని కలక్టరు ఆఫీసులో కలక్టరు శ్రీ యస్. భగవాన్‌దాస్ గారి, అధ్యక్షతనుజరిగింది. శ్రీయుతులు రొక్కం లక్ష్మీనర్సింహం యం. యల్. ఎ. పాతుల సన్నయ్య యం. యల్. ఎ. యస్. రమేశ్, ఐ. ఎ. యస్. (పబుకలక్టరు, పార్వతీపురం) కె. పి. శామ్యూయల్ (ఆర్. డి. ఓ.), కె. కొండయ్య, (ఎక్సిక్యుటివ్ యింజనీరు) మరి కొందరు సమావేశానికి హాజరైనారు.

శ్రీకాకుళం జిల్లా ద్వితీయ పశుప్రదర్శనాన్ని జూన్ 10 తేదీని శ్రీకాకుళం హైస్కూలులో ఏర్పాటు చేయుటకును, జిల్లాలోని తాలూకా కేంద్రాలలో కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీను పెట్టి వ్యవసాయ ముదుపులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు అమ్ముచుటకు శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాల డిప్యూటీ రిజిస్ట్రారును కోరుచూ యీ సంఘంవారు తీర్మానించారు. (స్వ. వి.)

శ్రీకాకుళంజిల్లా చేనేత పారిశ్రామికుల సమావేశం

శ్రీకాకుళం, మే 19: 16 తేదీ సాయంత్రం శ్రీకాకుళంజిల్లా చేనేత పారిశ్రామికుల అవసర సమావేశం జరిగింది. చీపురుపల్లి, శ్రీకాకుళం తాలూకాల నుండి చేనేత పారిశ్రామికులు విరివిగా సమావేశానికి వచ్చారు.

శ్రీకాకుళంజిల్లాలోని వివిధ చేనేత సంఘాలను సంఘటిత పర్చి తమకుగల కష్టములను నివేదించుకొనుటకు వీలుగా సాధ్యమైనంత వేగంగా జిల్లా చేనేత పారిశ్రామికుల సలహాసభ జరిపించుటకును, శ్రీకాకుళం బజవరాజుగారితో సంప్రదించుటకు కొందరు సభ్యులను ఎన్నుకొన్నారు.

శ్రీ టి. సత్యంగారు, చేనేత పారిశ్రామికులలో ఐకమత్యం వుండాలని హెచ్చరించారు. (స్వ. వి.)

నేషనల్ ఎకోరేడియో ఉత్సవం

తిరుపతి, మే 14: ఈ నెల 12 తేదీ యిచ్చట చిత్తూరు రేడియో హౌస్‌లో నేషనల్ ఎకో రేడియో ఉత్సవం సభ జరిగింది. జనరల్ రేడియో అప్లైయెన్స్ (మద్రాసు) మేనేజరు కె. యస్. వైద్యలింగంగారు సభకు అధ్యక్షతవహించారు. దేశీయ పరిశ్రమలకు దొక్కువ ప్రోత్సాహమివ్వాలని, ప్రస్తుతం యీ రేడియో ఉపకరణాలు హెచ్చుగా ఉన్నా, ఉత్పత్తి విశేషయము పెరిగినకొలదీ, పరిశ్రమ నష్టపడానికయ్యే ఖర్చు తగ్గుతుందనీ దాంతోపాటు ధరలు కూడా తగ్గగలవని అధ్యక్షులన్నారు. తేనీటి విందు జరిగింది. నరసింహంగారి వందనాలతో సభ ముగిసింది.

పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారి షష్టిపూర్తి సన్మాన సమాలోచన సభ

తిరుత్తని, మే 14: గత ముప్పది సంవత్సరముల నుండి చిత్తూరు జిల్లా బోర్డు సెకండరీ స్కూళ్లలో తెలుగు పండితులుగ పనిజేసి కీర్తాధిక గ్రంథకర్తలయి, తమిళ సారస్వతమందలి "కంబరామాయణము", "తిరుక్కురళ్", "నుణిమెళుత్తై", మున్నగు గ్రంథములను ఆంధ్రానువాద మొనర్చి కీర్తి నార్జించిన విద్వత్కవికుల తిలక శ్రీ పూతలపట్టు శ్రీ రాములు రెడ్డి గారి షష్ట్యబ్దపూర్తి సమయమున, యీ జూలై మాసములో సన్మానము చేయు విషయమై ఆలోచించుటకు గాను మొన్న చిత్తూరు బోర్డు హైస్కూలు భవనములో శ్రీ నలగాంపల్లె వేంకట కృష్ణయ్య నాయుడుగారి యాజమాన్యమున బహిరంగసభ జరిగినది. ఆ సభకు మండల మందలి అన్ని ప్రాంతములనుండి పండితులు, న్యాయవాదులు ప్రముఖ రైతులు అనేకులువచ్చారు. ప్రథమమున విద్వాన్ తాళ్లూరి అర్మగంపల్లెగారు శ్రీరాములు రెడ్డిగారి షష్టిపూర్తి సన్మాన కార్యావసరములను గూర్చి వివరించిన తరువాత పండితి బూదూరు రామానుజులు రెడ్డి, బొమ్మసముద్రం మునసామిరెడ్డి, కె. తిరువేంగడపిళ్లై, కాళహస్తి గీతాస్వాములవారు, వరదారెడ్డి, రాజశేఖరరెడ్డి, కె. రాఘవాచార్యులు మున్నగు వారు అనేకులు శ్రీరాములు రెడ్డిగారిపాండిత్య ప్రకర్షను వివరించారు. వారి షష్టిపూర్తి సన్మాన సందర్భమున ద్రవ్య సమర్పణతోబాటు సన్మాన సంపుటమునుగూడ ప్రచురించి సమర్పింపవలయునని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణమునకుగాను శ్రీ నలగాంపల్లె వేంకట కృష్ణయ్య నాయుడుగారి అధ్యర్థముక్రింద పలుకుబడిగల నొక కార్యవర్గమును ఆసభియందె ఎన్నుకొన్నారు. జూలై మాసాంతమున చిత్తూరునందె ఈ షష్టిపూర్తి సన్మాన మహోత్సవముజరుపునట్లు తీర్మానించుకొన్నారు. (స్వ. వి.)

మైసూరు రాజప్రముఖ్‌తో కె. సి. రెడ్డి సమాలోచన

బెంగుళూరు, మే 21: భారత ఉత్పత్తి మంత్రి కె. సి. రెడ్డిగారు గత రాత్రి ఇక్కడికి వచ్చారు. ఈఉదయం రాజప్రముఖును కలుసుకొని మాట్లాడారు.

ప్యాపలిలో క్షయ ఆస్పత్రి

విరాళాలకై ప్రముఖుల విజ్ఞప్తి

కర్నూలు, మే 16: కర్నూలు జిల్లా క్షయరోగనివారణసంఘ గౌరవ కార్యదర్శియగు డాక్టర్ జి. తిమ్మారెడ్డి (జిల్లా మెడికల్ ఆఫీసరు) సహాయ కార్యదర్శియగు డాక్టర్ డి. యస్. జానుగారు ప్యాపలిలో క్షయఆస్పత్రి నిర్మాణానికి యితోధికంగా విరాళాలివ్వవలసిందని జిల్లాప్రజలకు విజ్ఞప్తి చేశారు. "కర్నూలుజిల్లా క్షయరోగ నివారణసంఘం 1946 వరకు చురుకుగా పనిచేయుచుండెనని, పిరికృషి ఫలితముగా మదరాసు ప్రభుత్వమేగాక భారతప్రభుత్వముకూడ ఒక శానిటోరియం ప్యాపలిగ్రామములో నుండుటకు మంచిదని సంకల్పించారు. అయితే కొన్ని కారణాలవలన ఆ సంఘము సక్రమముగా పనిచేయక పోయినందున యేదేయం జరుగలేదు. యింతలో క్షయరోగము జిల్లాలో విజృంభించినది. అయితే ఈ తీరుణములో మంత్రివర్గములో జిల్లావాసులు యిరువురున్నందున క్షయరోగ నివారణ సంఘమును తిరిగి సక్రమముగా పనిచేయించిన త్వరలో శ్యాపలియందు శానిటోరియం స్థాపించగలము. ఇంతకు క్రితం ప్యాపలి సానిటోరియంకు 13 లక్షలు కేటాయించనని అందచానా వేసియున్నను, ఇప్పుడు నుకున్న ప్రకారం 6 లక్షలుచాలును. కాన ఉదారస్వభావులై ముందుకువచ్చి విరాళాలు ఇచ్చుటయే గాక, సభ్యులుగా చేరవలెనని" యీ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ప్యాపలిలో నిర్మించదలచిన శానిటోరియం గుత్తి రైల్వేస్టేషనుకు 12 మైళ్ళదూరములో నుండును. ఇచ్చట ఎండకాలములోకూడ మదనపల్లె మాదిరి యెక్కువ ఎండలులేక నివాసయోగ్యమైన ప్రదేశమని ఆరోగ్యశాఖ అధికారుల అభిప్రాయము. ఇంతకు క్రితం మదరాసుప్రభుత్వంలో ఆరోగ్య శాఖామంత్రిగా యుండిన శ్రీ॥ శ్రీమతి రుక్మిణమ్మగారు, ఆర్థిక మంత్రిగా యుండిన గోపాలరెడ్డి, ముఖ్యమంత్రిగా యుండిన శ్రీ కుమారస్వామిరాజాగార్లుకూడ ఈ ప్రదేశమును చూచి యిచ్చట శానిటోరియంనుండిన కర్నూలు, అనంతపురం, కడప ప్రాంతీయులకు మంచిదని తెలిపియున్నారు. అయితే శానిటోరియం స్థాపించుటకు అగు ఖర్చులలో సగము ప్రజలు భరించవలెనని మరతు పెట్టియున్నందున, యీ వ్యవహారమునకు పురుటిలోనే సంధికొట్టెను. అయితే యిప్పుడు ప్రజలనుండి విరాళాలు సేకరించుటయేగాక స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, పంచాయితీలు, మొదలగునవి [illegible] ముందుకు వచ్చునట్లు తెలుస్తున్నది.

శ్రీ శంకరరెడ్డి (స్థానిక పరిపాలన మంత్రి) గత నెల 20 వ తేదీ ఈ పట్టణమునకు వచ్చియున్నప్పుడు జిల్లా కలెక్టరు (శ్రీ వి. వి. మాధవరావు, జిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టరు జి. తిమ్మారెడ్డి, క్షయరోగ నిపుణుడు డాక్టరు అయ్యపురెడ్డి, డాక్టరు డి. యస్. జానుగార్లు ఆయనను కలుసుకొని యీ విషయమై చర్చించారు. వారి కార్యము ప్రజాశ్రేయస్సుకొరకు ఏర్పడినదిగాన సరియైన ఆందోళన చేసిన యెడల ప్రభుత్వం వారికి సహాయము చేయగలదని చెప్పి, వారి ఉద్యమమునకు తన ఆశీర్వచనములు యిచ్చారు.

ఈ నెల 25 వ తేదీ జిల్లా క్షయ నివారణ సంఘం సమావేశం జరుగనున్నది. (స్వ. వి.)

తిరుత్తని తాలూకా వ్యవసాయదారుల సంఘస్థాపన

తిరుత్తని, మే, 19: డి. మునిరత్నం నాయుడుగారి యాజమాన్యమున నిన్న ఈతాలూకా వ్యవసాయదారుల సభ ఒకటి జరిగింది. తాలూకాలోని అన్ని ప్రాంతాల నుంచి రైతులు మాత్రమే కాకుండా చిత్తూరుజిల్లా వ్యవసాయ శాఖాధికారి ఇ. జి. శివస్వామి అయ్యరు, తాలూకా వ్యవసాయశాఖాధికారి కె. వెంకటరావుగారలున్నూ వచ్చారు. తాలూకా వ్యవసాయసంఘ నిర్మాణోద్దేశాలను, ప్రభుత్వ సహకార సిద్ధాంతాలు, నిబంధనలను వేంగళరావుగారు వివరించారు. పి. గోపాలరెడ్డి ఎ. గోపాలనాయుడు, బూదూరు రామానుజులురెడ్డి మున్నగు వారు మాట్లాడారు. అటు వెనుక తిరుత్తని తాలూకా వ్యవసాయ సంస్థాపనం జరిగింది. సంఘానికి పి. గోపాలరెడ్డిగారు అధ్యక్షుడుగ, వి. గురుస్వామి నాయుడుగారు, ఉపాధ్యక్షుడుగ, ఎ. గోపాలనాయుడుగారు కార్యదర్శిగ, వి. గోపాలరాజుగారు సహకార్యదర్శిగ ఎస్. వి. శ్రీనివాసులునాయుడుగారు, కోశాధికారిగ, డి. మునిరత్నం నాయుడు, ఎ. గురవయ్య నాయుడు, ఎ. గోపాలరెడ్డి. పి. వి. నటరాజన్ వి. రామచంద్ర నాయుడు పి. చెంచురామానాయుడు, జి. బాలకృష్ణారెడ్డి, దొరస్వామిరాజు, సి. రామనాగారెడ్డి, కె. యన్. వరదరాజు, జి. వి. సుబ్రహ్మణ్యంరెడ్డి, ఇ. యస్. త్యాగరాజన్ గారలు కార్యవర్గసభ్యులుగ ఎన్నుకోబడ్డారు. సంఘప్రారంభ నిర్వహణానికి కొందరు రైతులు విరాళాలు కూడా ఇచ్చారు. (స్వ. వి)

మద్రాసు, మే 21: అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం బొంబాయి నుంచి మద్రాసుకు మే 1 వ తేదీన మార్చబడింది. మద్రాసులో కార్యాలయ చిరునామా 98 మవుంటురోడ్, మద్రాసు 2.

ఒంగోలు మున్సిపల్ హైస్కూలు రజతోత్సవం

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, మే 19: స్థానిక మున్సిపల్ హైస్కూలురజతోత్సవము యీ 4 తేదీన అతివైభవంగా జరిగింది. విద్యార్థులు, పుపాధ్యాయులు తీసుకూరు చేసిన కళాసాహిత్య, విజ్ఞాన, హస్తకౌశల, చారిత్రిక, వ్యావసాయక వస్తువులను, చిత్రములను ప్రదర్శించారు. స్కూలు పైభాగమున "లైటు" హౌసు అమర్చారు. ఆంధ్రదేశములో ఆలోచనలో వున్న పులిచింతల, కృష్ణా, పెన్నారు, సందిగొండి, ప్రాజెక్టులు కూడ అందముగా చిత్రించి, వీనివలన దేశమునకు ఎంతవరకు పుపయోగించేది చూపింపబడినది. విశాలాంధ్రరాష్ట్రము, రానున్న ఒంగోలుజిల్లా చిత్రములు గూడ వేయబడినవి. ఇటలీలో వున్న ఫిసాగోపురం, గేట్ వే ఆఫ్ యిండియా, తాజ్ మహల్, 14 అణా పొడువుగల పెద్దపులి, అజంతా ఎల్లోరా గుహలు ప్రాచీనకవుల చరిత్రలు, చెళ్లపిల్లి, కృష్ణదేవరాయలు ఫోటోలు, ప్రాచీన భారతమునగల రాజ్యములు, (అప్పటి పేర్లతోగల చిత్రములు) వేదములు, వాని వంశవృక్షము, ఇంగ్లీషుకవుల బొమ్మలు, హిందీ సాహిత్యము, పైన్సు ప్రదర్శనములలో, ఆకాశగంగ, పేముపరిశ్రమ, జీవశాస్త్ర ప్రదర్శనములు తిదితరములనేకములు ప్రదర్శింపబడినవి. స్కూలునకు ప్రథమంగా జరిగిన యీ రజతోత్సవములో, విద్యార్థులు చూపిన కళా నిపుణతకు పౌరులు ఆశ్చర్యము నొందిరి:

పార్లమెంటుసభ్యులు శ్రీ పి. రామయ్య చౌదరిగారు పతాకోత్సవము జరిపారు. శ్రీ యస్. వి. యల్. నరసింహంగారు (యం. పి.) వుపన్యసించారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభకు శ్రీ నటరాజన్‌గారు, (రాష్ట్ర) వుపాధ్యాయుల సంఘాధ్యక్షులు) అధ్యక్షతవహించారు. శ్రీ కె. సంజీవభట్, (జిల్లా విద్యాశాఖాధికారి) ప్రదర్శనములను తెరచారు. (ఆహ్వాన సంఘాధ్యక్షులు) శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారు, భావకవిత్వమును విద్యావిషయకములను గూర్చి గంభీరోపన్యసించారు. పాత విద్యార్థి సంఘ వార్షికోత్సవము, స్కూలు వార్షికోత్సవములు గూడ యీ రజతోత్సవసందర్భములోనే జరిగినవి.

పాతవిద్యార్థి సంఘ వార్షికోత్సవ సభకు (నర్సరావుపేట' మున్సిపల్ కమీషనరు) శ్రీ కె. రామనాథంగారు అధ్యక్షతవహించారు. (పాతవిద్యార్థి ప్రత్యేక సభలో (హైదరాబాద్ కళాశాలాధ్యాపకులు) ప్రస్తుత విద్యా విధానమును గూర్చి వుపన్యసించారు. పాతవిద్యార్థులు, కొన్ని రంగములు నటించిరి.

వార్షికోత్సవ సభ

స్కూలు వార్షికోత్సవ సభ శ్రీ నాయని నరసింహారావుగారు అధ్యక్షతన జరిగింది. శ్రీ జలనూతిం రుక్మిణీనాథ శాస్త్రిగారు వుపన్యసించారు.

శ్రీ డి. రాఘవరావుగారు, కన్వీనరు, మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, తమ సహోపాధ్యాయుల సహకారముతో ప్రదర్శనమును జయప్రదముగా జరిపారు.

యీ సందర్భంలో. 25 సం॥ నుండి పనిచేయుచు, పింఛను తీసుకొనుచున్న శ్రీ కె. వి. యల్. నరసింహంగారిని వుచితరీతిని సత్కరించారు. తమ సర్వీసు కాలములో విద్యార్థుల, పౌరుల ఆదరాభిమానములను చూరగొన్నారు.

నెల్లూరు జిల్లారైతు సంఘ కార్యవర్గ సమావేశం

నెల్లూరు, మే 20: ఈ జిల్లా రైతు సంఘ కార్యవర్గ సమావేశము జి. యల్లమందారెడ్డి (యం. యల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగింది. తాలూకా రైతుసంఘ అధ్యక్షు కార్యదర్శులు బసవారెడ్డి శంకరయ్య ఎస్. కాళారెడ్డి జి. సి. కొండయ్య కె. వి. రామయ్య చౌదరిగార్లు హాజరయ్యారు. రాష్ట్ర రైతు మహాసభను ఆగస్టు 1, 2, 3, తేదీలలో కనిగిరిలోనే జరుపుటకున్నూ ప్రారంభకులుగా బంకిం ముఖర్జిగారిని వుపన్యాసకులుగా, పి. సుందరయ్య, రావి. నారాయణ రెడ్డిగార్లను ఆహ్వానించుటకున్నూ తీర్మానించారు. రైతు సంఘ సభ్యత్వము చేర్పించే గడువును జూన్, 30 తేదివరకూ పొడిగించవలసినదిగా రాష్ట్ర రైతు సంఘమువారిని కోరుతూ తీర్మానం చేశారు.

శ్రీరామమోహన ఆయుర్వేద వైద్యవిద్వాన్ విద్యాలయం

రమణక్కపేట, మే 14: పోనల శంకరరావుగారు ఇలా వ్రాస్తున్నారు. కడచిన 3 సం॥ నుండి యిక్కడ శ్రీ రామమోహన ఆయుర్వేద వైద్య విద్వాన్ విద్యాలయం ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద ప్రచార సంఘం నారచేత నడిపింపబడింది. ఇది 4 వ సం॥ ప్రారంభం. విద్యాలయంలో యిప్పుడేవచ్చిన విద్యార్థులు చేరుతున్నారు. ఇంకా సీట్లు ఖాళీగావున్నవి. కొబట్టి ప్రవేశికలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నుగ్గమను పరీక్షలో మొత్తం 100 మార్కులు వచ్చిన విద్యార్థులు వెంటనే వచ్చి చేరవలెను. ఇతర వివరాలకు ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద ప్రచార సంఘం రమణక్కపేట నూజివీడు కు వ్రాసి తెలుసుకోవలెను.

35 వేలు దొంగలకు పెట్టిన మార్వాడీ

సికిందరాబాదు స్టేషనులో కత్తెర దొంగల కరలాఘవం

సికిందరాబాదు, మే 22: నిన్నటి దినం వరంగల్లు నుంచి సికిందరాబాదుకు ప్రయాణం చేస్తువుండిన ఒక మార్వాడీని, ఎలాగో కనుమరపించి నవరోజు దొంగలు అతనివద్దనున్న 15 వేల రూ. ల నగదునూ, 20 వేల నెక్కలనూ అమాంతం కొట్టుకు పోయారు. సికిందరాబాదు స్టేషనులో రైలు దిగి చూచుకొనేటప్పటికి తన ఏబ్బలనుంచి కనబడకపోగా ఆమార్వాడీ వెంటనే రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కీ. శే. హనుమార అప్పయ్యగారు

గుడివాడ, మే 20: పెయ్యేరు వాస్తవ్యులు హనుమార అప్పయ్యగారు ఈ 16-పరలోకగతులైరి. వీరికి 46 ఏండ్లు. ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు భార్యగలరు. వీరు లోగడ గుడివాడ తాలూకా బోర్డు అధ్యక్షుడుగను, జిల్లా బోర్డు సభ్యుడుగను పనిచేశారు. స్వ. వి

కీ. శే. రాయవూడి నారాయణగారు

జగ్గయ్యపేట, మే 19: స్థానిక కమీషన్ వ్యాపారస్తుడు రాయవూడినారాయణగారు ఈ తెల్లవారుఝామున అకస్మాత్తుగా మరణించారు. వారి మరణమునకు సానుభూతిగా యీ రోజు మార్కెటు మూసి వేసినారు.

స్థానికపోలీసువారు కంది గోపయ్య అను నతినిని అరెస్టుచేశారు. వారం రోజులక్రిందట గజ్జెల అడ్డిగీలు దొంగతనముగా కత్తిరించి మరాబు దుకాణములో అమ్మెనని ఇతనిపై ఆరోపణ చేశారు. ఆ బంగారు పట్టుబడినట్లు తెలిసింది. దర్యాప్తుజరుగుతున్నది.

స్థానిక మేజస్ట్రీటుకోర్టులో మదరాసు సిటీ పోలీసు చట్టము క్రింద సోమాల నోకాయపైన పోలీసువారు కేసుపెట్టగా వకవారము జైలుశిక్ష విధించబడినది. (స్వ. వి.)

రేడియో

మే 25 ఆదివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (ఎ) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 ఎమ్. వి. రమణమూర్తి 5-50 ఎస్. రంగయాచారి 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-20 గీతమంజరి (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం భక్తపోతన (బుర్రకథ) పాటు వెంకటసుబ్బయ్య బృందం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం భక్తపోతన (రెండవ భాగం) 7-30 ఎమ్. వి. రమణమూర్తి (గాత్రం) 7-45 మీమాంసా ధర్మము (ప్రసంగం) 8 ద్వారం నరసింగరావు (వయొలిన్) 9 ఆంగ్లమున వా॥ 9-15 లయ చిత్రము.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఉదయగానము (బి) 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మదుర టి వెంకటేశన్ (గాత్రం) 1-30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమాలిక (బి) 2 తమిళమున వా॥ 2-10 గానమంజరి (బి) 2-30 గీతకాగుధ్వం 3 తమిళటాకీ రేడియో పత్రికా ప్రచారం 4 గుజరాంతి (రూపకం-మళయాళం) 4-15 హిందీ మగ (కన్నడ రూపకం) 4-30 పాశ్చాత్య సంగీతం.

సా॥ 5-30 కాంచీపురం పి. జ్ఞానసుందరం (గాత్రం) 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం (ఆంగ్లం) 6-15 ఎమ్. యస్. క

మద్రాసు కార్పొరేషను ప్రత్యేక పనులశాఖ టెండరు నోటీసు

6 అం.ల డయామీటరు రాతి గొట్టములు (Stoneware pipes) 2000 నం.లు సప్లయి చేయుటకు కంట్రాక్టు యం. అండ్ యం. నం. 177.

పై కంట్రాక్టుకు సీలు వేయబడిన టెండర్లు కమిషనరుగారిచే రిప్పన్ బిల్డింగ్సులోని వారి ఆఫీసు వద్ద 10-6-1952 తేది మంగళవారం సా. 3 గంటలవరకు తీసికొనబడును. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. ఈ ఫారములు, ఫారము 1-కి రు.3/-లు చెల్లించి మద్రాసు కార్పొరేషను స్టోర్సు ఇంజనీరు గారివద్ద నుండి పొందవచ్చును. టెండరు ధరావతు క్రింద రు. 100/- లు కార్పొరేషను ట్రెజరీలో నగదుగ చెల్లించి అరసీదును ప్రతి టెండరులోను చేర్చి పంపవలెను.

మద్రాసు, 20-5-1952 } సి. నరసింహం, కమిషనరు.

దక్షిణ రైల్వే.

మద్రాసుజిల్లా - పెరంబూరు లైనుమీద 209/1 మైలు నుండి 218/1 మైలు వరకు 9 మైళ్ళు అంకెలమీద చేయు (Relaying) పని సంబంధమున శాలిక్లింగు, వర్కింగ్ మెటీరియల్ టెండర్లు వగైరాకు టెండర్లు.

దక్షిణ రైల్వే, రాయపురం, రీజినల్ ఇంజనీరుగారు పై పనికి సీలువేసిన టెండర్లు వారి ఆఫీసుకు 20-6-1952 తేది శుక్రవారం మ. 12 గంటలవరకు పంపగోరుచున్నారు.



ఫారములలో పంపు రీజినల్ ఆఫీసు ట్రెల్ పర్చుల్లో మద్రాసు 8, కు ఫారముల వెల రు. 10/- లు (పది రూపాయలు మాత్రమే) చెల్లించి, పోస్టుద్వారా కోరినచో పంపబడును. టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలో తైనను వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 19-6-1952 తేది గురువారం సా. 8 గంటలవరకు వారి చేయబడును.

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిన్ను చెల్లుబడి సర్టిఫికెటును రీజినలులో పంపవలెను.

బయానా మొత్తము రు.4,350/-లు రీజినల్ అకౌంట్సు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, మద్రాసు 8.కు 19-6-1952 తేది గురువారం సా. 8 గంటలు దాటకుండ, అడ్వాన్సుగా చెల్లించవలెను.

పనివిలువ ఇంచుమించు రు. 2,17,500/-లు.

కనీసపు మొత్తపు టెండరునుగాని, ఏ టెండరును గాని అంగీకరించవలసిన బాధ్యత రీజినల్ ఇంజనీరుగారికి లేదు.



ఆంధ్రవిశ్వవిద్యాలయం

ఇంటర్మీడియట్ పరీక్షాఫలితాలు

క్రింటటి మార్చిలో జరిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంటర్మీడియట్ పరీక్షలో ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

1 వ తరగతి : 216 23 35 38 42 43 48 49 59 60 65 70 73 80 85 88 97 325 50 52 53 65 83 427 503 13 19 44 45 664 709 32 39 45 46 47 48 1056 1143 1490 1503 48 49 82 1607 10 47 76 1815 23 2039 40 42 61 2183 2345 78 91 2400 3 5 6 8 23 30 32 36 39 40 41 55 56 93 94 2500 9 15 38 39 42 48 49 54 66 91 2646 56 63 65 80 82 2706 3063 65 67 85 92 3105 9 14 17 33 36 96 3324 26 32 34 49 52 62 66 3760 77 3931 96 4028.

2-వ తరగతి : 3 8 11 12 15 16 20 21 27 29 31 34 38 42 43 49 50 51 56 58 59 60 63 64 65 68 71 75 77 96 218 20 24 25 28 29 32 36 37 39 41 44 47 52 53 56 62 63 64 66 69 74 79 82 83 87 89 90 92 93 300 1 5 6 9 10 18 19 22 24 31 35 37 38 46 47 54 58 62 66 68 70 72 76 81 92 94 97 99 400 4 15 22 507 11 12 14 17 18 26 34 41 47 49 50 51 52 57 62 67 68 70 71 75 78 81 82 86 87 88 91 93 95 99 601 15 16 41 45 48 49 50 60 62 69 71 76 79 81 84 87 92 93 96 99 701 4 6 8 11 16 18 19 20 22 23 25 26 33 38 55 938 41 44 49 53 55 58 61 63 65 69 71 91 94 95 1003 5 21 22 23 26 29 43 47 58 60 61 63 68 69 74 79 83 89 92 94 1100 2 4 16 18 19 20 21 22 23 24 25 26 30 31 35 37 42 44 48 55 60 67 69 80 83 84 98 1200 2 5 10 17 24 26 28 33 34 35 37 38 40 41 43 46 49 50 51 53 54 57 59 60 63 67 71 83 1481 82 84 91 99 1513 14 20 27 33 38 65 67 72 85 87 89 98 1600 9 29 30 46 48 53 65 67 71 77 81 86 91 96 97 1703 7 10 15 18 19 20 21 22 23 25 26 27 28 31 32 34 35 36 37 42 45 48 53 54 55 56 58 61 65 68 70 77 79 82 87 89 91 95 97 99 1801 3 8 11 13 14 17 18 19 21 26 35 42 49 50 51 54 2041 45 46 49 59 60 63 64 71 75 83 85 86 88 90 92 94 98 99 2100 4 5 8 11 12 18 19 29 31 33 36 37 38 48 50 53 58 61 62 70 72 73 77 82 85 86 90 93 2210 2335 39 40 42 48 52 53 56 57 58 59 60 61 62 63 64 65 66 70 71 74 77 84 85 86 87 88 90 92 94 2402 7 9 11 12 17 22 24 25 27 34 42 45 46 53 54 60 61 63 66 69 72 74 78 82 87 89 92 96 99 2501 5 7 10 19 23 25 30 32 35 41 57 63 68 73 96 2614 28 30 32 34 36 54 64 70 78 88 2703 5 7 19 28 30 31 32 34 36 39 43 44 60 76 77 84 85 91 95 97 98 99 2805 7 11 12 13 22 25 28 29 42 44 47 49 50 70 72 74 81 85 87 2914 3064 66 69 74 76 78 82 84 86 93 97 99 3100 2 4 20 27 34 37 43 45 49 54 56 57 63 67 75 76 77 80 83 88 89 90 92 93 3201 3 6 12 16 19 20 22 23 29 32 39 47 3322 23 25 28 36 38 39 42 43 45 46 51, 53, 55, 77, 80, 84, 3402, 12, 17, 23, 27, 31, 33, 39, 40, 45, 51 54 58, 60, 64, 67, 68, 71, 83, 84 89 90 91 3502 6 7 9 12 14 24 42 44 46 47 55 60 61 62 68 70 77 3727 28 32 33 34 42 46 49 52 53 54 57 59 62 63 64 65 66 70 72 73 74 75 81 97 98 3926 29 32 33 37 40 44 45 46 47 48 50 52 58 59 65 69 70 75 81 82 90 91 99 4007 8 19 24.

1 వ భాగంలో మాత్రం ఉత్తీర్ణులైనవారు: 7 9 19 22 25 32 37 40 45 62 67 74 85 88 90 91 94 97 104 231 34 40 50 54 57 58 61 68 71 72 75 94 99 302 3 4 13 15 17 21 28 36 43 45 56 69 79 90 92 98 406 8 9 13 16 17 18 20 24 43 502 4 5 15 21 29 30 32 39 42 56 59 63 64 73 74 94 96 97 604 5 7 8 9 12 14 17 18 22 46 52 54 55 56 63 65 66 67 68 70 74 78 80 88 702 5 10 12 13 14 15 17 31 36 41 45 48 49 50 52 53 58 60 64 82 87 89 95 940 42 51 56 62 67 70 73 77 79 80 83 88 92 1028 32 33 34 39 42 43 48 52 54 57 66 67 72 78 80 82 90 1112 17 27 33 34 50 61 62 63 73 81 92 97 99 1204 07 29 42 61 62 76 79 80 84 1310 11 25 29 40 41 44 1483 85 88 93 98 1501 2 4 05 15 21 24 37 42 43 44 47 61 78 79 86 91 96 99 1602 03 04 06 11 18 19 21 28 35 42 45 52 56 62 63 84 98 99 170 09 11 12 16 17 24 38 40 41 43 47 49 51 62 66 69 75 86 90 1802 10 16 22 24 28 32 36 37 38 40 43 44 47 55 56 71 74 75 78 89 1900 2043 44 47 54 56 66 68 76 77 2109 22 68 78 2203 4 7 9 11 12 17 23 38 41 44 45 2321 23 25 36 49 50 51 89 93 2401 4 13 20 29 43 62 71 75 76 77 2502 6 14 21 60 62 64 67 87 89 93 99 2619 25 27 35 39 53 60 68 71 72 86 90 99 2700 1 9 12 14 22 25 35 42 50 63 65 72 78 79 82 86 2809 16 52 59 61 67 77 97 2901 2 7 10 11 15 17 20 21 22 24 51 3070 3101 11 28 42 44 53 61 65 66 69 72 74 3205 9 10 26 27 28 31 33 34 35 36 37 40 41 43 45 46 48 49 54 60 67 68 3321 31 33 40 63 64 70 86 87 92 3405 18 30 37 87 94 98 3503 04 05 10 11 17 26 27 37 39 41 48 50 52 53 54 57 66 71 73 74 75 78 79 80 81 85 87 89 90 96 3604 05 14 21 31 34 3731 35 37 67 82 85 86 87 89 90 91 92 96 3801 02 03 04 06 08 12 13 14 26 27 3935 53 77 78 89 92 4005 11 14 18 20 21 25 29 32 33 35 36 37 37-ఎ 39.

8 వ భాగంలో ఉత్తీర్ణులైనవారు: 14 22 28 30 36 57 67 69 70 72 137 144 145 148 149 153 154 155 156 157 159 160 167 170 172 178 180 182 184 186 187 188 192 199 200 212 213 214 215 219 222 271 275 284 295 315 316 332 339 356 361 386 446 452 453 456 461 467 471 472 479 482 483 485 487 493 494 495 497 498 499 569 572 604 608 618 619 625 629 635 642 659 689 743 812 817 820 821 822 828 829 830 833 835 836 838 842 845 846 847 849 861 869 871 874 875 880 881 885 886 888 889 891 892 895 896 900 904 906 907 908 911 915 918 921 922 923 924 925 927 929 932 934 936 937 959 1010 16 20 34 66 1107 32 45 47 66 75 77 89 99 1223 31 47 72 84 1310 11 12 16 58 60 67 70 78 79 87 89 90 96 99 1400 01 04 11 13 17 22 23 32 39 40 44 45 46 47 49 53 54 56 58 60 62 68 69 70 71 73 74 76 77 83 87 1507 12 19 45 47 66 1602 08 12 13 14 18 23 27 32 36 40 50 54 55 57 73 82 85 89 1762 73 96 1804 07 32 57 68 74 75 85 1912 14 17 25 35 36 39 43 50 51 63 64 66 77 80 82 86 89 90 92 94 95 97 99 2001 03 05 7 8 11 18 21 24 28 29 31 32 33 35 36 52 54 58 62 65 80 89 95 2106 7 17 27 30 35 42 43 45 46 51 52 59 74 75 92 95 2217 21 23 26 49 55 58 60 61 67 69 75 76 81 83 91 92 94 98 99 2300 1 2 5 6 10 11 12 13 14 15 16 17 18 32 34 41 43 46 49 50 68 72 73 76 79 81 97 2404 14 21 57 65 67 73 84 97 2503 16 18 24 31 47 51 67 70 2602 8 15 17 19 40 45 57 61 66 83 87 95 2722 58 86 2819 56 67 69 77 2904 70 72 94 96 3011 12 13 15 21 23 25 26 31 32 34 38 39 48 51 52 58 59 60 61 62 68 73 77 80 81 83 98 3103 8 10 13 18 22 24 30 35 3204 8 50 59 74 78 87 88 89 91 95 98 3301 3 4 7 9 11 15 16 17 20 47 59 66 67 72 73 76 78 88 93 3432 46 59 63 65 70 96 3510 18 19 23 38 40 56 57 3604 11 38 46 51 70 77 78 79 81 83 84 91 92 97 98 3700 2 4 5 7 8 14 15 17 22 23 24 25 26 69 71 3809 13 35 61 68 71 72 74 75 83 88 90 91 92 93 94 95 98 3903 5 8 9 12 13 14 16 20 21 23 25 39 43 51 53 56 57 61 62 64 66 77 78 79 83 86 87 88 92 95 4000 4 5 27 30 42 44 45 47 49 56 58 67 69 70 71 72 74 75 83 84 86 4861 6869.

191 2114 3178 3426 3447 3525 3738 విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

4 6 39 53 500 640 1109 1146 1342 1517 1522 1577 1581 1590 1615 1820 2202 2398 2529 2737 2848 2995 3125 3419 3690 and 3791 ఫలితాలు అపు చేయబడినవి.

13 590 598 603 643 897 1292 1941 2156 and 2254 ఫలితాలు రద్దు చేయబడినవి. రెండేళ్లవరకు వీరు పరీక్షకు కూర్చొండానికి అనర్హులుగా ప్రకటింపబడింది.

1661 1958 and 3181 ఫలితాలు కూడా రద్దు చేయబడినవి. వీరు 2½ సంవత్సరాలవరకు తిరిగి పరీక్షకు హాజరుకావీలులేదని ప్రకటింపబడింది.

ఇంటర్మీడియట్ సైన్సు

ఇంటర్మీడియట్ సైన్సు పరీక్షలో ఈ దిగువ నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు:

1 వ తరగతి: 4087 95 4101 13 23 26 34 42 43 49 58 63 71 4203 16 22 30 4375 80 82 91 95 4400 2 6 7 4536 47 48 54 58 68 72 76 84 4611 24 27 42 63 96 4705 8 18 40 4910 15 16 19 21 23 25 27 28 32 40 41 53 55 67 70 73 78 85 93 5007 9 14 24 27 28 33 34 35 36 49 65 67 69 75 81 5108 13 26 31 47 87 5238 5447 48 49 50 51 53 57 59 60 62 64 65 66 71 76 77 79 80 81 84 85 86 87 89 92 93 94 95 96 5500 3 6 8 11 12 13 15 16 17 18 19 27 29 33 34 38 48 52 53 57 59 62 68 73 76 92 5652 5876 84 85 87 92 95 5900 19 21 30 32 36 66 77 81 84 95 6000 3 27 28 31 32 35 36 37 38 40 48 62 66 67 69 77 78 84 89 90 6104 7 13 17 18 41 54 76 78 6201 11 21 32 6312 13 16 19 23 27 29 32 34 42 61 6411 6526 27 28 29 31 32 34 37 38 40 46 47 48 50 51 54 55 56 58 60 61 63 65 68 70 75 77 80 88 85 87 89 6632 33 43 55 59 62 67 68 74 86 96 6709 13 30 36 6901 4 5 7 8 9 10 19 26 28 33 34 40 44 48 51 58 60 61 62 64 67 69 72 75 79 88 90 91 97 7008 9 18 21 48 7239 41 42 43 45 53 54 57 67 75 77 80 82 92 95 97 98 7300 2 8 9 13 14 17 18 25 26 30 32 36 37 38 39 43 46 61 79.

2 వ తరగతి: 3327 4089 4102 8 9 12 18 25 28 30 31 39 44 51 56 64 65 68 69 73 77 78 81 82 87 93 95 4202 23 29 34 42 4372 76 84 90 92 99 4401 3 12 13 4534 38 43 45 46 51 58 57 59 61 65 69 74 77 83 88 91 97 4603 17 30 43 46 50 56 58 61 67 72 91 95 98 4707 10 11 13 17 20 34 36 37 42 47 51 53 54 66 68 75 77 79 81 87 89 4912 14 66 76 84 87 98 5002 3 5 12 21 22 29 42 44 59 61 68 71 78 86 96 5105 7 15 28 43 48 49 54 55 68 69 71 73 75 77 80 87 90 91 94 96 97 5210 15 17 35 36 69 5446 54 55 56 58 61 88 91 97 5523 26 32 35 37 44 54 56 65 66 69 72 84 91 5604 9 11 17 18 22 25 26 33 35 39 43 57 59 60 62 63 64 67 68 70 75 5874 82 89 90 91 99 5920 23 25 31 38 41 44 46 52 56 62 70 72 78 79 82 85 87 88 89 90 97 6006 9 19 21 22 26 41 45 50 60 65 75 76 79 82 83 87 92 93 96 97 6100 12 14 19 25 34 36 58 66 68 71 81 86 88 89 6200 12 15 17 18 20 23 30 34 6305 11 24 38 39 43 51 6407 6530 35 36 39 41 43 52 53 62 66 67 71 76 81 82 84 86 6636 39 47 48 50 61 77 79 84 90 6702 31 34 35 43 47 48 61 64 79 6902 06 13 16 17 20 25 27 29 30 37 39 41 42 50 52 53 57 71 76 89 92 94 96 7004 14 23 27 29 40 44 49 59 61 67 68 87 88 90 7103 8 9 10 12 13 35 36 7237 52 55 61 62 64 78 86 88 91 7306 15 28 31 34 41 45 56 70 90 7400 4 5 7409.

1 వ భాగంలో మాత్రం ఉత్తీర్ణులైనవారు: 4088 90 92 93 97 4115 53 76 88 98 4213 20 25 26 27 39 43 59 63 66 69 87 94 4307 73 74 78 83 4409 23 37 52 57 4539 49 56 60 85 4602 4 6 10 19 31 32 35 38 39 40 41 44 45 47 51 52 53 57 64 65 66 68 69 71 74 75 77 78 80 82 83 84 86 88 89 90 99 4703 4 9 15 16 21 24 26 30 31 33 44 49 55 61 63 70 71 73 74 78 82 95 4802 14 17 24 26 28 4917 20 30 31 35 49 50 51 57 65 74 82 92 5001 23 26 45 46 50 51 57 66 77 79 89 91 99 5101 12 19 29 30 36 40 44 46 58 61 66 70 89 93 98 5213 20 25 46 52 88 94 5303 8 13 14 20 24 44 47 52 54 5522 25 30 39 41 49 50 70 74 77 80 83 85 86 87 89 93 95 97 5602 8 14 16 20 23 24 27 28 29 32 37 40 42 44 55 55 65 69 74 76 91 93 5700 8 19 25 26 27 28 49 50 52 75 77 78 80 86 98 5922 29 54 80 6033 54 55 64 71 72 73 74 85 88 6108 9 11 15 26 38 43 48 49 62 65 69 70 75 87 96 6204 6 13 14 22 24 51 56 59 60 6304 7 10 21 35 47 48 49 56 59 60 81 6416 40 41 48 50 54 55 57 59 6525 59 6603 6 31 35 40 53 95 6708 12 15 17 25 29 50 67 73 76 82 86 92 94 96 98 6800 2 4 8 9 20 34 46 47 49 50 51 53 6903 39 32 46 47 49 56 66 70 84 85 93 92 7005 16 18 19 25 26 28 32 34 35 37 38 46 47 52 53 54 55 56 57 62 65 69 70 72 73 77 78 79 82 85 91 92 96 99 7104 7 11 18 21 24 27 29 32 33 42 44 55 68 7240 46 47 48 56 58 59 70 83 89 7312 19 23 44 47 55 64 68 69 71 72 76 86 91 94 99 7401 2 7 15 20 22 27 28.

3 వ భాగంలో మాత్రం ఉత్తీర్ణులైనవారు 4096 4116 19 21 22 36 37 38 40 46 48 55 62 76 80 90 4221 75 97 4304 27 28 29 31 34 39 41 47 58 60 83 87 95 4411 14 49 50 68 69 71 72 76 77 79 81 88 4500 20 22 23 29 40 42 44 67 70 75 98 4609 13 20 28 35 38 55 4752 57 59 64 80 4809 18 21 36 38 39 55 56 58 64 65 66 75 80 83 84 88 91 94 94 ఎ 4904 18 29 36 37 45 56 57 74 77 83 88 92 99 5001 13 18 26 37 62 64 66 70 74 5103 16 21 32 33 44 46 50 51 57 58 64 78 85 5202 18 21 45 57 58 80 89 5303 24 25 66 67 69 71 72 73 74 77 79 80 83 85 93 98 5400 5 9 13 14 15 23 25 43 45 52 67 68 69 70 78 82 90 99 5502 9 10 36 43 47 58 64 80 83 5669 78 80 5710 16 41 44 76 94 95 86 98 5800 4 6 10 11 12 13 15 16 17 18 21 25 29 34 35 44 93 5916 18 26 29 39 45 48 51 74 76 83 91 92 94 6001 7 10 13 17 18 23 25 29 30 39 52 55 56 58 59 6102 6 26 37 43 51 53 55 68 73 80 97 6202 8 25 29 40 41 46 66 67 71 72 78 81 84 87 93 95 6314 17 18 22 25 31 36 40 48 57 92 6417 64 68 78 80 88 95 6510 33 45 57 59 69 73 74 79 88 98 6613 16 19 23 25 41 46 51 52 63 64 65 66 69 71 72 75 80 93 6700 3 8 10 14 19 24 26 28 29 50 58 62 65 75 78 90 6864 66 72 73 78 80 85 6900 12 14 21 22 24 63 70 74 80 87 88 7002 5 20 24 31 34 39 35 76 7105 30 32 38 72 83 86 91 7200 1 13 34 44 49 62 65 66 71 73 81 83 84 87 89 90 93 95 7301 23 29 35 40 77 81 7437 40 41 47 53 55 62.

4210 4336 4362 50 88 6692 6768 ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

4100 4298 4480 4732 4922 5120 5302 5387 5388 5656 5747 5751 5791 5924 5957 5964 5965 5978 6011 6012 6722 6733 ఫలితాలు అపు చేయబడినవి.

4416 4428 4456 5463 5860 ఫలితాలు రద్దుచేయబడినవి. 2 సంవత్సరములవరకూ పరీక్షకు హాజరు కారాదు.

4302 4415 4421 5848 ఫలితాలు రద్దుచేయబడినవి. వీరు 2½ సంవత్సరములవరకూ పరీక్షకు హాజరుకారాదు.

6593 7145 ఫలితాలు రద్దుచేయబడినవి. 5 సంవత్సరములవరకు తిరిగి పరీక్షకు రెప్పరాదని నిర్ణయించబడింది.

రాయలసీమ-ఆంధ్ర బేధభావము

ప్రభుత్వం తలపెట్టలేదని విద్యామంత్రి ప్రకటన

తెనాలి, మే 21: రాయలసీమ-ఆంధ్రఅను బేధభావమును ప్రభుత్వము తలపెట్టలేదని విద్యామంత్రి డాక్టరు ఎం. వి. కృష్ణారావుగారు నేడు ఇక్కడ అధికారయుతంగా ప్రకటన చేశారు.

ఈ పురపాలకసంఘం మంత్రిగారికి పౌరసన్మానం చేసిన సందర్భంలో మంత్రిగారు ఈ ప్రకటన చేశారు. విజయవాడలో పండ్రంగి శేషరావు గారు ప్రభృతులు ఈవిషయమై చేసిన ఖండన తీర్మానం పత్రికలలో ప్రచురితమైనదనీ, ఆధారములేని వార్తలపై ఆరోపణలు చేయుట తగదనీ మంత్రిగారన్నారు. (స్వ. వి.)

మఛ్ ఖుండ్ ప్రాజెక్టు

జాయంట్ కంట్రోలుబోర్డు సమావేశం

మదరాసు, మే 23: మఛ్ ఖుండ్ ప్రాజెక్టు నిర్మాణ జాయంట్ కంట్రోలు బోర్డు ఇవ్వాళ సెక్రటేరియట్‌లో సమావేశమైంది. మదరాసు ప్రభుత్వం తరపున పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఎన్. రంగారెడ్డి, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు కార్యదర్శి శ్రీ టి. ఎం. ఎస్. మణి ఐ. సి. ఎస్., విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనియర్ శ్రీ జి. సుందరం. ఒరిస్సా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ నబకృష్ణ చౌదరి, ఒరిస్సా పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి, నదీలోయ ప్రాజెక్టులశాఖ కార్యదర్శి సమావేశంలో పాల్గొన్నారు. ఉభయ ప్రభుత్వాలకు సంబంధించిన పలువిషయాలను సమావేశమైన వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

గూడెముల అభివృద్ధి

ప్రభుత్వానికి శాసనసభ సభ్యుల విజ్ఞప్తి

మద్రాసు, మే 22: మద్రాసు శాసనసభ్యులు ఎ. రత్నం, స్వర్ణవేమయ్యగారలు నేడు ఒకప్రకటన చేస్తు వర్షాలు దండిగా పడినందున నీటి సరఫరా ప్రణాళికలు ప్రభుత్వం మంజూరుచేసిన విరాళాలు మురికిగూడెముల అభివృద్ధికి మళ్ళించాలన్నారు. వానవల్ల పదివేలమంది దాకా పేదవారు ఇళ్లులేక అవస్థపడుతున్నారనీ, తిండిలేక బాధపడుతున్నారనీ, ప్రభుత్వమూ, కార్పొరేషనువారు వారికి ఇండ్లు కట్టుకొనే గడలు, తాటాకులు సరఫరా చేయాలనీ కోరారు. ఇతర ఉదారసంస్థలు గ్రుడ్డాడా ఇందుకు తోడ్పడాలన్నారు.

మద్రాసుకు కె.సి. రెడ్డిగారి రాక

మద్రాసు, మే 22: భారత ప్రభుత్వ ఉత్పత్తి శాఖామాత్యులు కె. సి. రెడ్డిగారు ఈవాళ సాయంత్రం బెంగుళూరునుంచి రైలులో వచ్చారు. స్టేషనులో వారికి పలువురు స్వాగతం ఇచ్చారు. వారు మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారిని సెక్రటేరియట్‌లో చూశారు. సాయంత్రం అతిథేయవర్గంవారు ఇలియట్స్ రోడ్ ఉడ్‌ల్యాండ్సు హోటలులో వారి గౌరవార్థం అల్పాహారవిందు చేశారు. డి. మునికన్నయ్యగారు వారికి స్వాగతమిచ్చారు.

కె. సి. రెడ్డి, వి. వి. గిరి గారలు ఇవాళ గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీవెళ్లారు.

మదరాసు యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

మదరాసు, మే 22: బి. ఏ. (ఆనర్సు) ప్రిలిమినరీ బి. ఏ. (ఆనర్సు) ఫైనల్ యం. ఎ., బి. యస్, సి. (ఆనర్సు) పార్టు 1 పార్టు II (జియాలజీ తప్ప) ఇతర మెయిన్ సబ్జక్టు మాత్రం) ఎం. ఎ. డిగ్రీ (జియాలజీ మెయిన్ తప్ప) సైన్సు, సబ్జక్టు, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజికల్ కెమిస్ట్రీ యం. యస్. సి, డిగ్రీ ఎగ్జామినేషన్, లైబ్రేరియన్ డిప్లమా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్లమా బి, కాం (ఆనర్సు) బి. యస్. సి. డిగ్రీ ఎగ్జామినేషన్ పార్టు I (హిందీ మినహా పరీక్షాఫలితములు 24 తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు యూనివర్శిటీ భవనములవద్ద, ఆ సాయంత్రం పత్రికలలోనూ ప్రకటిస్తారు.

భారత అభివృద్ధికి అమెరికన్ సహాయం

శ్రీ శంకరరావుదేవ్ ప్రాతికూల్యము

కొల్హాపూరు, మే 21: భారతదేశానికి అమెరికా ద్రవ్యసహాయం చేయడం తన కెంతమాత్రమూ యిష్టములేదని సర్వోదయ సంఘ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నిన్న యిక్కడ పత్రికా ప్రతినిధులసభలో తెలిపారు. ఈ సందర్భమున అయన ఇలకా ఇలా అన్నారు: "ఏ జీవిత విధానాన్ని అవలంబించాలి? అమెరికన్ల జీవితవిధానాన్ని అవలంబించవలెనా? లేకరష్యనుల జీవితవిధానాన్ని అవలంబించవలెనా? లేక సర్వోదయ జీవితవిధానాన్ని అవలంబించవలెనా? అనే ప్రశ్న భారతదేశాన్ని యెదుర్కొంటున్నది. భారతప్రభుత్వం అమెరికన్ ద్రవ్యసహాయాన్ని స్వీకరించడం వల్ల ఈ దేశం అమెరికన్ జీవితవిధానాన్ని అవలంబించాలని భారతప్రభుత్వం కోరుతున్నట్లు కనిపిస్తున్నది. అమెరికన్ జీవితవిధానం భారతదేశానికి హానికరము. విదేశాలనుండి భారతదేశానికి సాంకేతిక శాస్త్రజ్ఞులు రావడానికి నాకు ఆక్షేపణలేదు. కాని యిట్టి సహాయంతో అమెరికను పరుకులు, అమెరికన్లు, వారి జీవితపంథా దేశంలోనికి దిగుతుందని నా భయము. కేవలంఆహారధాన్యాల ధర పెంపకం నాకు యెంతమాత్రమూ యిష్టంలేదు. ఆచార్య వినోబాభావే భూదాన యజ్ఞంవంటి ఒక భూదాన యాత్రను వచ్చే ఫిబ్రవరి నుండి ప్రారంభించ నేను ఉద్దేశిస్తున్నాను."

హైద్రాబాదులో వాన

హైదరాబాదు, మే 21: కొద్ది వారాలుగా ఎండలతో మటమట లాడిపోయిన హైదరాబాదులో ఇవాళ సాయంత్రం అపూర్వంగా మంచివాన కురిసింది. ఈ సంస్థానంలో వర్షారంభం మామూలు గాఎప్పుడూ జూన్ మొదటివారం చివర జరిగేది. కాని, యీ సారి అది ముందుగానే ఆరంభమైంది. సాయంత్రం 4½ దాకా ఎండలు చండంగా కొస్తూనేవుండి, ఉన్నదున్నట్లు చిటపట చినుకులు మొదలైనాయి. సాయంకాలం మంచి వాన కురిసింది.

ధాన్యం కొనుగోలుకు అమెరికన్ సహాయం

అదనంగా రు. 64½ కోట్లకు ఛెస్టర్ బౌల్స్ కృషి

న్యూఢిల్లీ, మే 22: "ధాన్యం కొనుగోలుకుగాను భారతదేశానికి 12½ కోట్ల డాలర్ల అదనపు గ్రాంటును (64½ కోట్ల రూపాయలు) యివ్వాల్సిందని నేను నా ప్రభుత్వానికి సలహాయిస్తున్నాను. ఈ గ్రాంటువిషయమై వాషింగ్టన్‌లో నేను వైదేశికశాఖ అధికారులతోను, కాంగ్రెస్ నాయకులతోను చర్చిస్తాను. కాంగ్రెస్ దయట్టినిర్ణయం చేస్తుందో నేను చెప్పలేను. కాని జూలై 1-వ తేదీన ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి కొంతసహాయం జరుగుతుందనే ఆశ నాకున్నది" అని ఆదివారంనాడు వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్లుతున్న అమెరికన్ రాయబారి ఛెస్టర్ బౌల్స్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులసభలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సందర్భమున ఛెస్టర్ బౌల్స్ ఇంకా యిలాఅన్నారు: "పంచవర్ష అభివృద్ధిప్రణాళికను అమలు చేయడానికి అవసరమైన పెట్టుబడిద్రవ్యం, రూపాయల రూపమైనది, ఈ ధాన్యంకొనుగోలు గ్రాంటుమూలమున భారతదేశానికి చేకూరుతుంది. మొదటి గ్రాంటు భారతదేశం బుల్‌డోజర్లు, ఎక్స్‌వేటర్లు గొట్టపుబావులను దించేయంత్రాలు మున్నగు యంత్రసామగ్రి కొనుగోలుకు డాలర్లు యివ్వడానికి ఉద్దేశించబడింది. అమెరికా భారతదేశానికి ద్రవ్యసహాయం చేస్తున్నంత మాత్రంచేత భారతదేశ వైదేశిక విధానం మారుతుందని చెప్పలేము లేదు. సాంకేతిక సహకార వప్పందం సదుద్దేశ్యపూరితమైనది. ఈ సాంకేతిక సహకార వప్పందాన్ని అనుసరించి యిప్పుడు భారతదేశంలో 41 టెక్నిషియన్లు, 51 ఇతరులు వున్నారు. భారతదేశం ప్రత్యేకంగా కోరినప్పుడే భారతదేశానికి అమెరికన్ టెక్నిషియన్లను పంపుతున్నారు. భారతి జాతీయ అభివృద్ధి పథకాన్ని నిర్వహించే బాధ్యతే ముఖ్యంగా భారతీయులపైన వున్నది. ఈ పథకాన్ని త్వరలో అమలు చేయడానికి కొంతవరకు సహాయం చేయడమే అమెరికా ఉద్దేశ్యము. ఏవో పరతులతో అమెరికా భారతదేశానికి ద్రవ్యసహాయం చేస్తున్నదనే సూచనలను ఛెస్టరు బౌల్సు తిరస్కరించారనియు. పి. ఐ. వారు తెలుపుతున్నారు. "ఇదివరకు యిట్టి అనుమానా లేవైనా వున్న యిప్పుడవి పటాపంచలై పుంటవి. అభివృద్ధిపథకాల నిర్వహణానికి తోడ్పడాలని ఉభయ ప్రభుత్వాలు గాఢంగా వాంఛిస్తూవుండటంవల్ల అమెరికా ఈ సహాయం చేస్తున్నది. తిరువాన్కూరు-కొచ్చిన్ అమెరికను గూఢచారులమయంగా వున్నదని పార్లమెంటులో ఒక కమ్యూనిస్టు సభ్యుడు చెప్పడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇట్టిగూఢచారులు యెవ్వరు లేరు. భారతదేశానికి వచ్చిన టెక్నిషియన్లు మున్నగు వారందరు భారతప్రభుత్వం కోరితేనే వచ్చారు" అని బౌల్సు అన్నారు.

భారత అభివృద్ధికి అమెరికన్ సహాయం

శ్రీ శంకరరావుదేవ్ ప్రాతికూల్యము

కొల్హాపూరు, మే 21: భారతదేశానికి అమెరికా ద్రవ్యసహాయం చేయడం తన కెంతమాత్రమూ యిష్టములేదని సర్వోదయ సంఘ కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ నిన్న యిక్కడ పత్రికా ప్రతినిధులసభలో తెలిపారు. ఈ సందర్భమున అయన ఇలకా ఇలా అన్నారు: "ఏ జీవిత విధానాన్ని అవలంబించాలి? అమెరికన్ల జీవితవిధానాన్ని అవలంబించవలెనా? లేకరష్యనుల జీవితవిధానాన్ని అవలంబించవలెనా? లేక సర్వోదయ జీవితవిధానాన్ని అవలంబించవలెనా? అనే ప్రశ్న భారతదేశాన్ని యెదుర్కొంటున్నది. భారతప్రభుత్వం అమెరికన్ ద్రవ్యసహాయాన్ని స్వీకరించడం వల్ల ఈ దేశం అమెరికన్ జీవితవిధానా